# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 6, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## దిగువ మానేరుకు పోటెత్తిన వరద

### ఎల్ యం డి ప్రాజెక్టు ఆరు గేట్లు ఎత్తివేత



2వ పేజీలో...

## యూరియా కోసం రైతుల
# ఎదురుచూపులు

- 20 రోజుల నుంచి తక్కువ సరఫరా
- యూరియాను బ్లాక్ చేస్తున్న ఫెర్టిలైజర్ దుకాణదారులు
- ఒక్క యురియా బస్తాకు రూ. 330, అదనంగా జింక్ బస్తా కొనాల్సిందే
- పట్టించుకోని సంబంధిత అధికారులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సకాలంలో అందజేయాలని ఆదేశిసున్నా సిబ్బంది నిర్లక్ష్యం వలన రైతులకు యూరియా అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు కొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేస్తుంటారు. జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల ఎకరాల పైన వరి పంట సేద్యం చేస్తున్నారు. ఈ వర్షాకాలంలో వరి పంటను రైతులు ఎక్కువగానే సాగు చేశారు. వర్షాలు అధికంగా ఉండడంతో పాటు వ్యవసాయ బావులలో నీరు ఎక్కువగా ఉండడంతో రైతులు వరి పంట సాగుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.



2 లో..

## ఇంట్లో నీరు నిల్వ ఉండొద్దు



2 లో..

- మంచినీరులోనే డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయి
- వారానికి 2 రోజులు డ్రైడే పకడ్బందీగా చేపట్టాలి
- డ్రైడే కార్యక్రమం క్షేత్ర పరిశీలనలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

తంగళపల్లి, ప్రభాతవార్త : ఏ ఇంట్లో వర్షపు నీరు, మంచి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పంచాయతీ వైద్య ఆరోగ్యశాఖ క్షేత్ర సిబ్బందికి సూచించారు. మంచినీరులోనే డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయన్నారు. మంగళవారం డ్రైడే ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ తంగళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో పర్యటించి పారిశుధ్య తనిఖీలు చేశారు. కలెక్టర్ ఇండ్లలో, ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉందా? నిల్వ నీటిలో లార్వా ఉన్నది లేనిది పరిశీలించారు.

## జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు
# ఓటర్లుగా గుర్తించబడాలి




జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

2వ పేజీలో...

కరీంనగర్ ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్ కళాశాలల్లో అర్హులైన వారందరిని ఓటర్లుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి.గోపి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో పాటు విద్యార్థులతో ఓటర్ నమోదుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమావేశాన్ని నిర్వహించారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలు పాటించాలి




- ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలి
- సెక్టార్, పోలీస్ సెక్టార్ అధికారుల పాత్ర కీలకం
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, వీటిలో సెక్టార్, పోలీస్ సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.

2 లో..

# యూరియా కోసం రైతులు ఎదురు చూపులు

మొదటి పేజి తురువాయి..

కాగా జగిత్యాల జిల్లాలో 3 లక్షల ఎకరాల వరిపంట సాగుచేయగా, మొక్కజోన్న 20 వేల ఎకరాలు వేయగా, ఉద్యాన వన పంటలు మామిడి 35 వేల ఎకరాలలో, 11 వేల ఎకరాలలో పసుపు, 4 వేల ఎకరాలలో కూరగాయాలు, 12 వందల ఎకరాలలో మిర్చి పంట, పత్తి, తదితర పంటలు వేసినారు. కాగా ఈ పంటలకు యూరియాను ఎక్కువగానే వాడుతారు. కాగా వరికి మొక్కజోన్నకు, పసుపుకు, మిర్చి , కురగాయలకు రెండవసారి యూరియా వేయాల్సి ఉండగా గత 20 రోజుల నుండి యూరియా సరిపడ సరఫరా కాకపోవడం వచ్చిన యురియా ఫర్టిలైజర్ దుకాణ దారులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి కృత్రిమ కోరత సృష్టిస్తున్నారు. వ్యాగన్ల ద్వారా కరీంనగర్‌కు టన్నుల కోద్ది యూరియా రాగా అక్కడి నుండి పెద్దపల్లి, సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాలకు సరఫరా అవుతుంది. అయితే జగిత్యాల జిల్లాలో యూరియా ఎంత అవసరం ఉన్నది అనే విషయం వ్యవసాయ అధికారులు సక్రమంగా తెలుపక పోవడంతోనే యూరియా తక్కువగా వస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ నుండి లారీల ద్వారా వచ్చిన యూరియా ను సోసైటిలు, అగ్రోస్, డిసిఎంఎస్, ఫర్టిలైజర్ దుకాణల ద్వారా రైతులకు విక్రయాలు చేస్తుంటారు. కొద్ది మొత్తంలో యూరియా రావడంతో ఏ సోసైటిలో సరిపోవడం లేదు. కొన్ని ప్రాంతాలలో, మండలాలలో ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు ఒక్క యూరియా బస్తా రూ. 270 ఉంటే ఆయా దుకాణదారులు ఒక్కోక్క యూరియా బస్తా రూ.330 వరకు అమ్మడమే కాకుండా అ యూరియా బస్తాతో పాటు, జింక్, లేదా సాఫ్ పౌడర్ తప్పని సరిగా తీసుకోవాలని ఆదేశిస్తున్నారు.లేకుంటే యూరియా బస్తాలు ఇవ్వమని కరాకండిగా చెపుతున్నారు. దీంతో రైతులు తప్పకుండా నష్టమైన కోనాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరికి మొక్కజోన్నకు ఉద్యన వన పంటలకు రెండవ సారి సమయానికి యూరియా చల్లడము, వేయక పోవడంతో ఆయా పంటలకు రోగాలు రావడంతో పాటు, పంటల దిగుబడి తక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి.అంతే కాకుండా యూరియా తక్కువగా సరఫరా కావడం ఎదైన ఒక సోసైటికి వచ్చిన యూరియాను రైతులు అవసరం మించి రెండు బస్తాలు అవసరం ఉంటే 4 బస్తాల పైననే తీసుకెల్లడంతో పాటు, ఇతర మండలాలు, కొడిమ్యాల, మల్యాల, గొల్లపల్లి, రాయికల్ తో పాటు అనేక మండలాల రైతులు జగిత్యాలకు వచ్చి యూరియాను తీసుకెల్లుతుంటారు. అలాగే కొన్ని ప్రాంతాలలో దుకాణదారులు యూరియాను కృత్రిమ కోరత సృష్టించి ఎక్కువ రేటుకు అమ్మడం, వ్యవసాయ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం, తనిఖీలు చేయక పోవడం దొరికిన వారిపై ఎలాంటి కేసులు పెట్టడం గాని, దుకాణాలు సీజ్ చేయడం కాని చేయక పోవడంతో దుకాణదారులు ఎదేచ్చగా యూరియాను బ్లాక్ చేస్తూ, ఎక్కువ రేటుకు అమ్మడం, దానితో పాటు జింట్, సాప్ పౌడర్ అంటగట్టడం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన వ్యవసాయ అధికారులు జగిత్యాల జిల్లాకు యూరియా ఎంత అంసరం ఉన్నదో గుర్తించి ఇండెంట్ ముందుగానే పంపించాల్సి ఉండేదని, కొద్ది మోత్తంలో సరఫరా అయిన యూరియా బ్లాక్ మార్కెటే చేసి ఎక్కువ దరకు విక్రయాలు జరుపుతున్న ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం ఎంతవరకు సమంజసమని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత ఉన్నతాధికారులు ప్రత్యేక చోరవ తీసుకోని జగిత్యాల జిల్లాకు అవసరం ఉన్నంత మేరకు యూరియాను తెప్పించి సోసైటిలు, అగ్రోస్, డిసిఎంఎస్‌ల ద్వారా విక్రయించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**యూరియా కొరత లేకుండా ప్రయత్నిస్తున్నాం**

**ఇతర రాష్ట్రాల నుండి రావడం,వర్షాలతో కొంత ఆలస్యం అవుతుంది.**

**దివ్యభారతి, మార్క్‌ఫేడ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిఎం**



ఇతర రాష్ట్రలైన ఓరిస్సా, మద్యప్రదేష్ తదితర రాష్ట్రాలనుండి యూరియా రావడం జరుగుతుందని వర్షాలు ఉండడం చేత కొంత రావడం ఆలస్యం అవుతుందని, కరీంనగర్‌కు వ్యాగన్ల ద్వారా వచ్చాక జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్లా, కరీంనగర్ లకు లారీల ద్వారా జిల్లాలలోని చివరి మండలాకు వెల్లడం ఆలస్యం అవుతుందని, దానికి తోడు వర్షాలు పడడం చేత మరి కొంత అలస్యం అవుతుందని, ఇప్పటికి కరీంనగర్‌లో 630 టన్నుల యూరియా ఉన్నదని, మరో మూడు రోజులలో 2600 టన్నుల యూరియా కరీంనగర్‌కు వ్యాగన్ల ద్వారా చేరుకుంటుందన్నారు. వ్యవసాయ అధికారులు మాకు ఇండెంట్ ఇచ్చిన విదంగా సరఫరా చేస్తున్నామని, కొందరు రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసి ఇంట్లో బద్ర పరుచుకుంటున్నారని ఉమ్మడి జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేకుండా పత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం**

**నెరెళ్ల భూమా రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు**



గత 20 రోజుల నుండి సోసైటిలలో, అగ్రోస్, డిసిఎంఎస్ దుకాణలలో యూరియా దోరకడం లేదని ఒక వేళ వచ్చిన వెంటనే రెండు గంటలలో యూరియా అయిపోతుందని మల్లి రావాలంటే వారం పడుతుందని మల్లి వచ్చిన వెంటనే రైతులు ఎక్కువగా తీసుకోవడంతో యూరియా సరిపోవడం లేదని వరి, మొక్కజోన్న, పత్తి, పసుపు, రెండవ దపా యూరియాను ఉపయోగిస్తున్నామని సరిపడ రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వ్యవసాయ అధికారులు ఎందుకు ఎక్కువగా తెప్పించడంలేదని రైతులకు అవసరాన్ని బట్టి యూరియాను ఎక్కువ మొత్తంలో తెప్పించాలని అదికారలు పత్యేక దృష్టి పెట్టి యూరియాను ఎక్కువ మోత్తంలో తెప్పించి రైతులను ఆదుకోవాలి.

**మార్క్‌ఫెడ్ ద్వారానే కొంత విక్రయాలు జరుపుతున్నారు.**

**అల్లూరి మహేందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మెట్‌పల్లి**



రైతులకు ఈ సమయంలో యూరియా చాల అవసరం ఉన్నదని ఒక్క మార్క్‌పెడ్ ద్వారనే కొంత వరకు యూరియాను విక్రయాలు జరుపుతున్నారని, ఎందులో సక్రమంగా దోరకడంలేదని ఈ సమయంలో వరి, పత్తి, మొక్కజోన్న. పసుపు పంటలకు చల్లక పోతే పంటలు దిగుబడి రాదని నష్ట పోతామని యూరియాను ఎక్కువ మొత్తంలో తెప్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని పేర్కొన్నారు.

## జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్లుగా గుర్తించబడాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, మెడికల్, నర్సింగ్ కళాశాలల్లో అర్హులైన వారందరిని ఓటర్లు గుర్తించబడేలా సెప్టెంబర్ 5వ తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలు పూర్తిచేసుకొని ఓటరుగా గుర్తించబడని వారందరిని ఓటర్లుగా గుర్తించేలా ఒక్కో కళాశాలకు ఒక జిల్లా అధికారిని, తహసిల్దార్, బిఎల్ఓలను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. కొత్తగా ఓటర్ల నమోదుకు అవకాశం సెప్టెంబర్ 19 వరకే ఉన్నందున ఆదార్, బర్త్ సర్టిఫికేట్‌లు, పాస్ ఫోటోల ద్వారా ఓటరు గుర్తింపు ఫారం 6ను నమోదు చేయాలన్నారు. జిల్లాలలోని దివ్యాంగులు, వయోవృద్ధుల వివరాలను సరిచూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కళాశాల నోడల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలు పాటించాలి

మొదటి పేజి తురువాయి..

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ అండ్ సెక్టర్ పోలీస్ ఆఫీసర్స్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ ఇ.బాస్కర్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మూడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న 785 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణకు 78 రూట్లలో 78 సెక్టార్ అధికారులను నియమించాలని,వీరికి అదనంగా మరో 20 శాతం సెక్టార్ అధికారులను రిజర్వ్ కింద ఏర్పాటు చేశామని,సెక్టార్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలపైన పోలింగ్ జరుగు తేదినా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అత్యంత కీలకంగా వ్యవహరిస్తారని అన్నారు.పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని,పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పన పరిశీలించాలని,నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలని,పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల పరిధిలో పార్టీ ఆఫీసులు లేకుండా పరిశీలించాలని,అనుమతి లేని ప్రచార వాహనాలు,ప్రభుత్వ భవనాలు ఉద్యోగుల వాహనాల వినియోగం,ఎంసిసి నిబంధన ఉల్లంఘనపై నిఘా ఉంచాలని,వ్యక్తిగతంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించకుండా రూట్ మ్యాప్ ఫైనల్ చేయవద్దని,రిపోర్ట్ చేయడం మర్చిపోవద్దని కలెక్టర్ సూచించారు.పోలింగ్‌కు ముందు నిర్వహించే ఓటరు సవరణ షెడ్యుల్‌పై ప్రస్తుత ప్రచారం నిర్వహించాలని,అధికారి వద్ద ఉన్న ఓటర్ జాబితాలో పేర్లు చూసుకునే విధంగా ఓటర్లకు సమాచారం అందించాలని,ఈవిఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని,పోలింగ్,ఐదు రోజుల ముందు ఓటరు స్లిప్పుల పంపిణీ జరిగేలా బూత్ స్థాయి అధికారులను పర్యవేక్షించాలని,ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు స్వతంత్ర్య అభ్యర్థులతో ఎటువంటి సంబంధాలు పెట్టుకోవద్దని,పోలింగ్ నాడు రిజర్ ఈవిఎం యంత్రాలు, ఎక్స్ట్రా పవర్ బ్యాక్‌లు సేకరించాలని,ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన భద్రత ఉండేలా చూసుకోవాలని,పోలింగ్ సిబ్బందికి చివరి నిమిషంలో వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని, పోలింగ్ బూత్ వద్ద ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు పరిశీలించాలని కంట్రోల్ రూమ్ పంపాలని తెలిపారు.సెక్టార్ అధికారులు ప్రైవేట్ వాహనాలు వినియోగించవద్దని అదనపు ఈవిఎం యంత్రాలను స్లిక్కర్లు లేకుండా పెట్టుకోవద్దని మీడియాతో అభ్యర్థులతో రాజకీయ పార్టీలతో సంప్రదించవద్దని పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో నరసింహమూర్తి,కోరుట్ల ఆర్డీవో రాజశేఖర్, మాస్టర్ ట్రైనర్స్ కార్ సుదీర్,డాక్టర్ తిరుపతి, సెక్టోరియల్, పోలీస్ సెక్టార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో నీరు నిల్వ ఉండొద్దు

మొదటి పేజి తురువాయి..



ఇంటింటికి తిరిగి ఇంట్లో, పరిసరాలను పరిశీలిస్తూ నీటి నిల్వలను తొలగిస్తూ ప్రజలకు కలెక్టర్ అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ నీరు వస్తుందా? చెత్త సేకరణ వాహనం రోజూ మీ ఇంటికి వస్తుందా? మీ ఇంట్లో ఎవరికైనా చికెన్ గునా య్, డెంగ్యూ జ్వరాలు వచ్చాయా అని ప్రజలను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా నిర్వహిస్తూ ప్రతి ఇంట్లో ఉన్న నీటి నిల్వలు లేకుండా ఫ్రైడే డ్రైడే పాటించాలని చెప్పారు. ఇండ్లలో మంచినీరు నిల్వకుండా చూడాలన్నారు. మంచినీటిలోనే డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయన్నారు. వారానికి రెండుసార్లు డ్రైడే చేపడితే దోమలు వృద్ధి చెందకుండా, దోమ కాటు రాకుండా నియంత్రించవచ్చన్నారు. పరిశుభ్రమైన ఆహారం, తాగునీటిని మాత్రమే ఈ వర్షాకాలం తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే దోమలు కుట్టి డెంగ్యూ వస్తే చాలా కష్టమని, ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ప్రాణహాని ఉంటుందన్నారు. రెండు వారాలకు ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించేలా ప్లాన్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

**వంటగది, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపండి...** రాళ్లపేట ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వంటగది బాగోలేదని, టాయిలెట్‌కు విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ నూతన వంటగది, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి వీలుగా వెంటనే గ్రామపంచాయతీ తీర్మానం పూర్తిచేసి ప్రతిపాదనలు పంపాలని ఎంపిడివో లచ్చాలును ఆదేశించారు.

**ప్రభుత్వ వైద్య కళాశాల బిల్డింగ్ పెండింగ్ పనులను మిషన్ మోడల్‌లో పూర్తి చేయాలి...** రెండో బైపాస్‌లో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల బిల్డింగ్ పెండింగ్ పనులను 9 రోజుల్లో పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే తరగతులు ప్రారంభం కానున్న దృష్ట్యా అదనపు మ్యాన్ పవర్ పెంచుకుని 3 షిఫ్టులలో పనులు మిషన్ మోడల్‌లో చేపట్టాలన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా వైద్యాధికారి సుమాన్ మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## దిగువ మానేరుకు పోటెత్తిన వరద

మొదటి పేజి తురువాయి..

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ఉపరితలం ఆవర్తనంతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో చెరువులు, కుంటలు ,జలాశయాలకు వరద పోటెత్తుతుంది.తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి జలాశయానికి ఎగువ ప్రాంతాలతోపాటు మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.దీంతో ఎల్ఎండి నిండు కుండాల మారింది.అప్రమత్తమైన అధికారులుప్రాజెక్టు ఆరు గేట్లు దిగువకు నీటీని విడుదల చేశారు.గేట్లు ఎత్తే సమయంలో అధికారులు రిజర్వాయర్ దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే విధంగా సైరన్ మోగించారు.50వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో...రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఎల్ఎండి రిజర్వాయర్‌లోకి ఎగువ ప్రాంతాలతో పాటు మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి ఎల్ఎండి ప్రాజెక్టులోకి భారీగా వర్షం నీరు వచ్చి చేరుతుంది. మంగళవారం ఉదయం 9 గంటల వరకు ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్ట్‌లోకి దాదాపుగా50 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని అదికారులు తెలిపారు.ఎగువ ప్రాంతంలోని నదుల నుంచి దాదాపు 0 వేల క్యూసెక్కులు వస్తుండగా, మిడ్ మానేరు జలాశయం నుంచి దాదాపుగా 20 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.ఎల్‌యండి పూర్తి సామార్థ్యం 24 టీఎంసీలు కాగా,ప్రస్తుతం 22 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అదికారులు తెలిపారు.ఆరు గేట్లు ఎత్తిన అధికారులు ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో అధికంగా ఉండటంతో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల తర్వాత ప్రాజెక్ట్‌కు ఆరుగేట్లు దాదాపు2ఫీట్ల మేర ఎత్తి దాదాపు21 వేల క్యూసెక్కుల నీటీని దిగువకు వదిలినట్లు అధికారులు తెలిపారు.దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు ఏఈలు కాలిదాసు,వంశి కోరారు.పశువుల కాపరులను వాగులోకి రావద్దని సూచించారు.పరీవాహక ప్రాంతం వెంట గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కాటిపల్లి లింగారెడ్డి, తోట రాజు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన ఉపాధ్యాయులను రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాసంచాలకులు శ్రీదేవ సేన రవీంద్ర భారతిలో జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కాటిపల్లి లింగారెడ్డి, తనుగుల గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు తోట రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాటిపల్లి లింగారెడ్డి, తోట రాజు తన తోటి ఉపాధ్యాయులు సమాజ భాగస్వామ్యంతో పాఠశాలను అభివృద్ధి పరిచి, విద్యార్థుల సంఖ్యను పెంచిన విధానాన్ని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా లింగారెడ్డి, రాజు మాట్లాడుతూ.... పాఠశాల



అభివృద్ధికి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవార్డును తమ తల్లిదండ్రులకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. తమ గ్రామానికి చెందిన కాటిపల్లి లింగారెడ్డిని, తోట రాజును అవార్డును పొందిన సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు.

## న్యూ మిలీనియం పాఠశాల, చాణక్య డిగ్రీ, పిజీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో, స్థానిక చాణక్య డిగ్రీ, పిజీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదిన నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే జమ్మికుంట పట్టణంలోని న్యూమిలీనియం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ మునిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..... న్యూ మిలీనియం పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక పోటీలలో పాల్గొని వారిలోని ప్రతిభను ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులే, ఉపాధ్యాయులైె సాటి విద్యార్థులకు విద్యాబోధన చేయడం అదే స్పూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, వారిని మనస్పూర్తిగా ఆశీర్వదిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు గురువులపై క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థులు గురువులను పూల మాలలతో సన్మానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.విశ్వనాథ రెడ్డి, పాఠశాల ఇంచార్జీ ఎం. తిరుపతి రెడ్డి, అయిత రాధిక, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ, పిజీ కళాశాలలో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. వంశీకృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థిని, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అంతేకాకుండా సర్వేపల్లి చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ శివ, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా సదానందం

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05 :**



మానకొండూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఖాదరగూడెం గ్రామానికి చెందిన కీసారి సదానందం (మనతెలంగాణ రిపోర్టర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయం ఆవరణలో జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి ముదిరాజ్, మాల కనకయ్య ముదిరాజ్, ఎరవేని రామాంజనేయులు ఆధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మానకొండూర్ నియోజకవర్గస్థాయి ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. నియోజకవర్గం గౌరవ అధ్యక్షునిగా నెల్లి శంకర్ముదిరాజ్ మానకొండూర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కీసర సంపత్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా బొజ్జ తిరుపతి ముదిరాజ్, కూన శంకర్ ముదిరాజ్ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే మానకొండూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బోయిని వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా గట్టు శ్రీధర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి శేఖర్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు పప్పు సమ్మయ్య ముదిరాజ్, గొల్ల శ్రీనివాస్ ముదిరాజ్, కూన శంకర్ ముదిరాజ్, బైక రాజమౌళి ముదిరాజ్, పిట్టల మధు, నెల్లి శ్రీనివాస్, నియోజకవర్గంలోని ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయిన గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధ్యాడపు శ్రీనివాస్ను గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. పలువురు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మును ముందు మరిన్ని అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కోక్కు వెంకటి, దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, బండ విష్ణు కుమార్, చిలుక అనిల్, ప్రవీణ్, రాకేష్లతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులుపాల్గొన్నారు.


## మానకొండూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా సదానందం

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05 :**

మానకొండూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఖాదరగూడెం గ్రామానికి చెందిన కీసారి సదానందం(మనతెలంగాణ రిపోర్టర్)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయం ఆవరణలో జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి ముదిరాజ్, మాల కనకయ్య ముదిరాజ్, ఎరవేని రామాంజనేయులు ఆధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మానకొండూర్ నియోజకవర్గస్థాయి ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. నియోజకవర్గం గౌరవ అధ్యక్షునిగా నెల్లి శంకర్ముదిరాజ్ మానకొండూర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కీసర సంపత్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా బొజ్జ తిరుపతి ముదిరాజ్, కూన శంకర్ ముదిరాజ్ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే మానకొండూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బోయిని వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా గట్టు శ్రీధర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి శేఖర్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు పప్పు సమ్మయ్య ముదిరాజ్, గొల్ల శ్రీనివాస్ ముదిరాజ్, కూన శంకర్ ముదిరాజ్, బైక రాజమౌళి ముదిరాజ్, పిట్టల మధు, నెల్లి శ్రీనివాస్, నియోజకవర్గంలోని ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.


## ఘనంగా కేంబ్రిడ్జ్ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05 :**

మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల సంధర్భంగా స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంబ్రిడ్జ్ స్కూల్ కరస్పాండెంట్ దుంపేటి అంజలి, ప్రిన్సిపాల్ దుంపేటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు గొప్పవని కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటి భావితరాలకు స్పూర్తిదాయకమన్నారు. తల్లిదండ్రుల తర్వా గౌరవించి పూజించేది ఉపాధ్యాయులనే అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్ది వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, గీత, సువర్ణ, నర్మద, చందన, మౌనిక, సుధ, రోజా, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

**-ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు.. కేసు నమోదు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం ఇందిరానగర్ కొత్తపల్లికి చెందిన ఎర్ర లింగయ్య, ఆరెల్లి సమ్మయ్యలు ద్విచక్రవాహనంపై తుమ్మనపల్లి గ్రామానికి పని నిమిత్తం వెళ్తుండగా, తుమ్మ నపల్లి బస్టాండ్ సమీ పంలో వరంగల్ నుండి కరీంనగర్ వెళ్తున్న ఎర్టిగా మారుతి కారు అతివేగంతో వచ్చి మోటార్ సైకిల్ను వెనుక నుండి ఢీ కొట్టడంతో ఎర్ర లింగయ్య (45) అక్కడిక్కడే మృతి చెందగా, సమ్మయ్యకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు హుజురాబాద్ సిఐ రమేష్ తెలిపారు. జరిగిన సంఘటనపై మృతుడు లింగయ్య కుమారుడు ఎర్ర వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందిరానగర్ కొత్తపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 'బలగం' సినిమా సర్పంచ్ ఇకలేరు

**-నాగారంలో కళాకారుడు నర్సింగం మృతి**

**కోనరావుపేట, ప్రభాతవార్త**



'బలగం' సినిమాలో సర్పంచ్ పాత్ర పోషించిన కీసరి నర్సింగం(65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన కీసరి నర్సింగం గత కొంత కాలంగా అనారోగ్యంతో మంచం పట్టాడు. ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మంగళవారం కన్నుమూశారు. నర్సింగం గ్రామంలో పోస్టుమాన్ విధులు నిర్వహిస్తునే, నాటకాల పట్ల ఆసక్తి కనబరిచే వారు. గ్రామాల్లో వీధి నాటకాలను వేస్తూ, పలువురిని మెప్పించే వారు. అంతేకాకుండా తుపాకీ రాముడు వేషం ధరించి మెప్పించడంతో పాటు ఇటీవల బలగం సినిమాలో సర్పంచ్ పాత్ర ధరించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. సోమవారం మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్రావు వచ్చి పరామర్శించారు. నర్సింగంకు భార్య, కొడుకు,కూతురులు ఉన్నారు. కాగా నర్సింగం మృతి పట్ల జిల్లా కళాకారులు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 135 వ జయంతి వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 135వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలబాలికలు ఉపన్యాసాలు,పాటలు,డ్యాన్సు లతో ఆకట్టుకున్నారు. తరువాత విద్యార్థులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గత పది సంవత్సరాలుగా తెలుగు బోధిస్తున్న జి.ప్రేమలత టీచర్ని ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయులు కె.సరస్వతి,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16వరకు మోడల్ స్కూల్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్స్

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ఇంటర్ ఫస్ట్ ఇయర్లో అడ్మిషన్స్ పొందగోరు విద్యార్థులకు ఈ నెల 16వ తేదీ వరకు గడువు పెంచబడినట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 17 గ్రామాలకు సంబంధించిన విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు ఎవరైనా గానీ మోడల్ స్కూల్ ఇంటర్ ఫస్ట్ ఇయర్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇంకా ఎవరైనా విద్యార్థులు ఉంటే వెంటనే ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా స్థానిక సాయి జీనియస్, కేరళ హైస్కూల్, పట్టణంతో పాటూ, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేశారు. ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీ విద్యార్థులను, పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల నిర్వాహకులు చౌకి రమేష్, ఎంఏ. బారీ, సెలీనాబీరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో...

తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిరంతరం సేవలందిస్తున్న 50మంది ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న 285మంది ఉపాధ్యాయులందరికీ పెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయులు భూపతి, భూమయ్య, లలిత, తపస్ అధ్యక్షుడు గాడిపెల్లి అంజయ్య, కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి పిస్క రమేష్, జుంబర్తి శంకర్, అందె శివప్రసాద్, కిషన్, మోహన్, విష్ణుకుమార్, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, కృష్ణమోహన్ రావులు పాల్గొన్నారు.



### పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని టీచర్స్ క్లబ్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు రేగుల భూమానందం అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బెజ్జారపు వేణుగోపాల్-మాధవి దంపతులను తహశీల్దార్ ఇట్యాల కిషన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సత్యనారాయణ, నర్సయ్య, లక్ష్మీనర్సయ్య, ఖలీల్, వెంకటేశం పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## యువతి యువకులకు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ జాహెద్ పాషా అన్నారు. మండఅల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై తహసీల్దార్ జాహెద్ పాషా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జాహెద్ పాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాలను ప్రజల ఓట్ల ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాల నిండి ఓటర్ కార్డు మంజూరైన వారికి ఓటు వేసే అవకాశం ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వైశాలి,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కార్మికులు ఇబ్బందులకు గురవుతున్న అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బేస్ వర్క్‌షాప్ టైర్ సెక్షన్‌లో ఓబి మట్టి కొట్టుకోవచ్చి బురదమయంగా మారిందని, కార్మికులకు ఇబ్బంది అవుతుందని తెలిసిన కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. కార్మికుల ఇబ్బందులను తెలుసుకున్న టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ మంగళవారం అక్కడికి చేరుకొని సమస్యను పరిశీలించారు. బేస్ వర్క్‌షాప్, ఓల్డ్ సైట్ ఆఫీస్‌ని కాలనీ నుంచి కాలనీ కృషి భవన్‌కు మార్చుడం జరిగిందని, టైర్ సెక్షన్‌కు సంబంధించి షెడ్ పనులు ఇంకా పూర్తి కాకపోవడం వలన టైర్ సెక్షన్ ఇంకా షిఫ్ట్ చేయలేదని, సెక్షన్ మార్చకుండానే మెనెజ్మెంట్ చుట్టూ ఓబి మట్టి పోయించడం వలన భారీ వర్షాలకు మొత్తం కొట్టుకోవచ్చి సెక్షన్‌లోకి వెళ్లే దారి పూర్తిగా బురదమయంగా మారి పని స్థలాల్లోకి వెళ్ళ పరిస్థితి లేదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారుల దృష్టికి తీసుకుపోతున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు శంకర్ నాయక్, ప్రాజెక్ట్ సెక్రటరీ కొంగ రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఇంజనీర్ పాషా, రాంమోహన్, ముసుకుల అనిల్ రెడ్డి, రాజయ్య, రాజేశం, వెంకట్రావ్, పుట్ట ప్రభాకర్, రామచందర్, మల్లికార్జున్, సతీష్ తదితరులున్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రాధకృష్ణన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా రాధకృష్ణన్ దేశ ప్రజలకు అత్యుత్తమ సేవలందించారన్నారు. తాను రాసిన ఇండియన్ ఫిలాసఫీ గ్రంథం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని గుర్తుచేశారు. వారి ఆలోచనలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ విద్యార్థి భవిష్యత్తు తరాలకు మంచి బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసులతో పాటు పలువురు అధ్యాపక బృందం పాల్గొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురు, బాలికల పాఠశాలలతో పాటు మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## రైతు సమ్మేళనంకు కథలాపూర్ నాయకులు

కథలాపూర్, ప్రభాతవార్త



రంగారెడ్డి జిల్లా బొంగులూర్‌లో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యవసాయ దాని అనుబంధ రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు సమ్మేళనం నిర్వహించగా, జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ అనేక హామీలు ఇచ్చి మర్చిపోయారన్నారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గంలో గల నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని తెలంగాణ ప్రభుత్వం హామి ఇచ్చి మరిపోయిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరుపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, కార్యదర్శి జలపతిరెడ్డి, సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు కృష్ణస్వామి, నాయకులు ముద్దం రాము, నరెడ్ల రవి, నరసింహారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మారు జనార్ధన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త సమ్మె

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి అన్నారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మె నోటీసును తహశీల్దార్‌కు మంగళవారం యూనియన్ నాయకులు, టీచర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఐసీడీఎస్ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారుల నుండి స్పందన రాకపోవడంతో సమ్మెకు దిగాలి స వస్తుందన్నారు. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, పెన్షన్‌లు, ఈఎఫ్ఐ, ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు ఇవ్వాలన్నారు. మండల నాయకులు శ్రీదేవి, విజయలక్ష్మి, రాజమణి, భాగ్యలక్ష్మి తదితరులు

## మా బాధ్యతలు మరింత పెరిగాయి

- జిల్లా అవార్డు గ్రహీతలు

పాలకుర్తి, ప్రభాతవార్త.







పాలకుర్తి మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. బసంతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ బోధిస్తున్న డి.రాజేందర్, జడ్పిహెచ్ఎస్ కన్నాల నుంచి స్కూల్ అసిస్టెంట్ తెలుగు వి.శ్రీనివాస్, ఎంపిపిఎస్ పుట్నూర్ నుంచి ఎస్‌జిటి రవి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందారు. ఈ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం, తమపై భారం మరింత పెరిగిందని, ఈ బాధ్యతను విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కోసం నిర్వహిస్తామ సమాజంలో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు తాము కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. పాలకుర్తి మండల ప్రజల తోడ్పాటుతో తాము మరింత ముందుకు సాగుతామన్నారు.పాలకుర్తి మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల ఆయా పాఠశాలల యాజమాన్యాలు, పంచాయతీ పాలక వర్గంతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు వారిని అభినందించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముకని అభిప్రాయ పడ్డారు.

## మన ఇంటికే -మన సంజయ్ కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ చేపట్టిన మన ఇంటికే -మన సంజయ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 2వ వార్డు హాజిపుర, గోత్రాల కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి వార్డులోని సమస్యలు తెలుసుకొని సమస్య సాధనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, నాయకులు రఫీ, వాసిక్, బీఆర్ఎస్ నాయకులు, యూత నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**వేషాదారణలతో అలరించిన చిన్నారులు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా జరుపుకున్నారు.కృష్ణాష్టమి పండుగ గురువారం జరుపుకోవాల్సి ఉండగా జిల్లా కేంద్రంలోని కొన్ని చోట్ల చిన్నారులు కృష్ణుడు,గోపిక వేశాలతో మంగళవారం జరుపుకున్నారు.సార అయాన్స్,సార ఆధ్వి అనే ఇద్దరు అన్న,చెల్లెల్ల తల్లిదండ్రులు కృష్ణుడు,గోపిక వేషాలతో అందంగా తయారు చేయగా చిన్నారులను పలువురు అభినందించారు.అయాన్స్ చేతిలో పిల్లన గ్రోవి, తలకు కిరీటం పెట్టుకొని అందులో నెమలి పించం ధరించి,మెడలో హారం వేసుకొని శ్రీకృష్ణుడు వేశంతో అలరించగా అధ్వి లంగా,ఓణి ధరించి సిగ్గుతో చూస్తున్నట్లుగా గోపిక వేశంతో ఇరువురు చిన్నారులు ఇంటిల్లి పాధిని అలరింప జేశారు.అలాగే వేదాన్స్ విద్విలా,అక్షా తదితరులు కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.



# మంత్రి ఉదయ్‌నిధి స్టాలిన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయ్‌నిధి స్టాలిన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేసిన భరత్ సురక్ష సమితి నాయకులు.భారత్‌సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద తమిళనాడు మంతి ఉదయ్ నిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం చేశారు.నాయకులు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని అవమానించేందుకు అహంకారుల కూటమిలోని నేతలు పోటీపడుతున్నారు.హిందూ ధర్మంపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మలేరియా,కరోనా ఎలా అయితే వ్యాపిస్తుందో అలాగే సనాతన ధర్మం కూడా దేశంలో అలానే వ్యాపిస్తుంది అని అధికార మదంతో మాట్లాడడం వారి వినాశనానికి నాంది.హిందూ ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా ఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,కొత్తకొండ బాలయ్య,వేముల దేవరాజం,శీల గంగారాం,గాదాస్ భూమయ్య, బండారి మల్లికార్జున్,వడ్డేపల్లి మురళీధర్, వన మాల సత్యనారయణ,తునికి అంజయ్య, మహేష్,సంపత్‌రావు,గాజోజు సంతోష్, నారెం దుల శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, రాజేంధర్, కస్తూరి లక్ష్మారెడ్డి, గణపతి, నరేంధర్, రాజు, మాడిశెట్టి మల్లేశం,బసెట్టి దుబ్బరాజం,గంగ్ర ప్రవీణ్, బొందుకూరి శ్రీనివాస్,బిట్టు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కొందరి దాతల సహకారంతో రూ.20 వేల విలువగల క్రీడా దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు.అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గొల్లపల్లి గణేష్ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కోసం సహాయం చేయాలని తనకు తెలిపిన మిత్రులను కోరగా వారు స్పందించి రూ.20 వేలు సాయం అందించారు.దాతలదించిన విరాళాలతో గణేష్ క్రీడా దుస్తులను కొనుగోలు చేయగా,గ్రామ సర్పంచ్ కొండపల్లి లక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగాఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా జగిత్యాలలోని ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవాసదన్ ప్రధాన కార్యదర్శి సూరజ్ శివశంకర్ ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవన్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు శిష్యులు పాల్గొని,రామకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా పలువురు శిష్యులు మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం విద్యాబుద్దులు నేర్పిన గురువులదేనని, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపేది గురువులేనని,ఉపాధ్యాయులు అందించిన విజ్ఞానంతోనే ఉన్నత స్థాయిలోకి ఎదగటానికి దోహదపడిందని కొనియాడారు.ఆరు దశాబ్దాల క్రితం జగిత్యాల మల్టీపర్పస్ హైస్కూల్‌లో ఉద్యోగ భాధ్యతలు చేపట్టిన ముద్దు రామకృష్ణయ్య గొప్ప మానవతా వాది,పండితుడు,తత్వవేత్త అని,విదేశాల్లోని ఆధునిక,సాంకేతిక పరిజ్ఞాన విద్యావిధాన పద్దతులను ఇక్కడి విద్యార్థులకు నేర్పించారని,సూరజ్ శివశంకర్ గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎలిమెల్ల సత్తయ్య,ఎర్ర తిరుపతి,అయ్యవారి లక్ష్మినారాయణ,బాల గంగాధర్,తాటిపెల్లి ఆనందం, ఆవారి కైలాసం,అలిశెట్టి ఈశ్వరయ్య,కస్తూరి కిషన్,వైని లచ్చన్న,కప్పల చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ విజేతలను సన్మానించిన డా.శైలేంధర్ రెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రాంచీలో గత నెలలో వాకో ఇండియా నేషనల్ కిట్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ కనబరచి పథకాలను సాధించిన ముగ్గురు విద్యార్థులను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా.ఎడమల శైలేంధర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.మంగళవారం స్థానిక వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్‌లో క్యాడేట్,జూనియర్ స్థాయిలలో పథకాలు సాధించిన సాయి సృజన్,హర్షిత్,వశిష్టలను డా.శైలేంధర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా.శైలేంధర్ రెడ్డి మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్‌లోని వివిధ విభాగాల్లో జగిత్యాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో గర్వకారణ మన్నారు.అంతర్జాతీయ స్థాయిలో పోటీకి వెళ్లే మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు తనవంతు సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్ రామాంజనేయులు,బార్ అసోసియేషన్ ఉపాధ్యాక్షులు,బిఆర్ఎస్ నాయకులు సిరిపురం మహేంధర్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీరాముల సుదర్శన్,ఫిజియోథెరఫిస్ట్ జహీర్,తోట హనుమంతు,గంగాధర్,శ్రీనివాస్,రవి,వెంకటేష్,సంతోష్‌తో పాటు పలువురు ఉన్నారు.

## మెడిసిన్ సాధించిన మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థి

కోనరావుపేట,ప్రభాతవార్త



మోడల్ స్కూల్‌లో విద్యనభ్యసించి, ప్రభుత్వం కోటాలో మెడిసిన్ సీటు సాధించిన పూర్వ విద్యార్థికి మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిజామాబాద్ గ్రామానికి చెందిన సర్ధాని రోహితిని ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకోని మంగళవారం సత్కరించినట్లు ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోహితి తండ్రి నాగరాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నప్పటికి, ప్రభుత్వ పాఠశాలలోనే తన కూతురును చదివించడం అభినందించగల విషయమన్నారు. రోహితి సంగారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో మెడిసిన్ సాధించిందన్నారు. అందుకే విద్యార్థులు తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి, ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని సౌకర్యాలుతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయుల పాత్రలను పోషించారు.విద్యార్థులు,ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎల్‌సి డాక్టర్ సయ్యద్ హమీద్ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ దాసరి రాజేంధర్,పాఠశాల కో ఆర్డినేటర్ కోమాకుల రాజు, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు,విద్యార్డులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రభుత్వం లోక్ అదాలత్ లను నిర్వహిస్తోందని దీనిని సద్వినియోగం చేసుకొని కేసుల నుంచి విముక్తి పొందాలని ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం కోరారు. మంగళవారం ట్రాఫిక్ ఎస్సై మీడియాకు ప్రకటన విడుదల చేశారు. జాతీయ లోక్ అదాలత్ ఆదేశాలతో జగిత్యాల జిల్లా న్యాయస్థానంలో ఈనెల 2 నుంచి 9 వరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు.వివిధ రకాల కేసులతో పాటు ట్రాఫిక్ కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని ట్రాఫిక్ ఎస్సై తెలిపారు.జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,పెండింగ్ చలాన్‌లు కట్టుకొని కేసుల నుంచి విముక్తి పొందవచ్చన్నారు.వాహనదారులు సత్వరమే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం కోరారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :

భరణి నక్షత్రం సందర్భంగా ధర్మ పురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమ ధర్మరాజు ఆలయంలో మంగళ వారం అర్చకులు రుద్రాభిషేకం నిర్వహిం చారు.ఉదయం వేళలో స్వామివారికి మన్య సూక్తం,ఆయుష్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే హోమం,హారతి,మంత్రపుష్పం,తదితర కార్యక్రమాలు నిర్వహిం చారు.భక్తులు అధిక సంఖ్యలో యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజ నిర్వహించారు.

## లోక్ అదాలత్‌పై అవగహన...

పెగడపల్లి – ప్రభాతవార్త :



మండంలోని సుద్దపల్లి, బతికపల్లి, పెగడపల్లి, నామాపూర్, ఎల్లాపూర్, రాజారాంపల్లి గ్రామాలలో మంగళవారం పెగడపల్లి ఎస్ఐ సిహెచ్ సతీష్ లోక్ ఆదాలత్‌పై ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న గొడవలు, యాక్సిడెంట్, భార్య భర్తల, డ్రంక్ ఆండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన కేసూలు లోక్ ఆదాలత్‌లో కేసూలు తీసివేయబడునన్నారు. మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# డివిజన్‌లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ మేరకు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ వేషాలు ధరించి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డిస్టిక్ గవర్నర్ హనుమన్ల రాజరెడ్డి, లయన్స్ పిడిజి అనంతర శివప్రసాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. అలాగే జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించగా ఉపాధ్యాయ బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యాపరంగా మాత్రమే ముందుకు సాగవచ్చని ప్రతి విద్యార్థి విద్యలో ముందుండాలని కోరారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కన్న కళలను నెరవెర్చి గురువులకు మంచి పేరు తీసుకరావాలని అకాంక్షించారు. ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల, కళాశాలల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, లయన్స్‌క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి మండలంలో...**

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో రాధాకృష్ణ జయంతి పురష్కరించుకుని మాతృశ్రీ విద్యా మందిర్ పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోగ గంగాధర్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ రాపల్లి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం శ్రీమిత్ర ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ హనుమన్ల రాజరెడ్డి, జిల్లా రిజినియల్ అడ్వైజర్ అనంతుల శివప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను చెప్పిన విధంగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు రెబ్బటి రాజశేఖర్, లయన్స్‌క్లబ్ సబ్యులు జెడి సుమన్, గురుడూ శ్రీకాంత్, గడ్డం శేఖర్, బొల్లం మహేష్, హెచ్ఎం మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## లయన్స్‌క్లబ్ రక్తదాన శిబిరానికి విశేష స్పందన

మల్లాపూర్ – ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ హనుమన్ల రాజరెడ్డి, జిల్లా రిజినియల్ అడ్వైజర్ అనంతుల శివప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అద్వైత హాస్పిటల్, రాధా బ్లబ్లడ్ సెంటర్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం మంగళవారం నిర్వహించారు. కాగా యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈమేరకు క్లబ్‌అధ్యక్షుడు కనుక సంజీవ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా అని తెలిపారు. మానవ శరీరంలోని అవయవాలకు, కణాలకు అక్సిజన్‌ను శక్తిని రక్తం సరఫఱా చేస్తుందని అలాగే శరీర ఉష్ణోగ్రత హెచ్చు తగ్గుదలలో కూడా ఉపయోగపడుతుందన్నారు. రక్తంను అప్పుడప్పుడు దానం చేస్తే ఎన్నో ఉపయోగాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు 66 సార్లు రక్తదానం చేసిన సోమ శ్రీనివాస్, క్లబ్ రిజినల్ సెక్రటరి రుద్ర రాంప్రసాద్, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రమేష్, కొమటి రాంరెడ్డి, సాదుల్లా, వెంకటస్వామి, దేవ మల్లయ్య, క్యాతం సురేష్‌రెడ్డి, గుగ్గిల్ల శేఖర్, సిరిపురం రవీంధర్, లింగమూర్తి, ముత్యాల శ్రీను, శంకర్, శ్రీను, ఎన్టీఆర్, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

## 11న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకై రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.సాయి ఈశ్వరి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విదులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే మంత్రి సత్యవతి రాథోడ్‌కి ఐసిడిఎస్ కమీషనర్‌కి వినతిపత్రం సమర్పించినప్పటికి అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మెకు పోవాల్సి వచ్చిందని తెలిపారు. అంగన్‌వాడీలకు ఉద్యోగం పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 26వేలు అందజేయాలని, అలాగే పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకార్యం, రూ. 5లక్షలు ఇవ్వాలరి రిటైర్మెంట్ వయస్సు 60సం.లు నిర్ణయించాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అలాగే అంగన్‌వాడీలకు కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి, ఇతర ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఇతరత్రా సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపడుతున్నామని ఇటి దర్నాను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీదేవి, విజయలక్ష్మి, రాజమణి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితులకు అండగా వచ్చే ఎన్నికల్లో ఎన్నారైల పోటీ

**-వివిరావుపేట గల్ఫ్ సంఘ అధ్యక్షుడు పెనుకుల ఆశోక్**

మల్లాపూర్ – ప్రభాతవార్త :

గల్ఫ్ బాధితులకు అండగా వచ్చే ఎన్నికల్లో ఎన్నారైలు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారాని వివిరావుపేట గల్ఫ్ సంఘ అధ్యక్షుడు పెనుకుల ఆశోక్ తెలిపారు. మంగళవారం మండలంలోని వివిరావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల్ఫ్ వివిరావుపేట సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గల్ఫ్‌లో గాయపడి మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో అన్ని పార్టీలు విఫలమయ్యాయి. అలాగే నకిలీ ఏజెంట్ల మోసాలు ఆరికట్టి గల్ఫ్ కార్మికులు మోసపోకుండా చూడాలని ఆధికారులను కోరారు. అలాగే గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కుటుంబాలకకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు కేటాయించి నష్టపరిహారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రఘు, రాజేశం, పన్నాల



శ్రీను, భూమేష్, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యవసాయ పాడి గేదె మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన మెడబోయిన కుమారస్వామి అనే రైతు యొక్క పెంపక వ్యవసాయ పాడి గేదె మంగళవారం రోజున కురిసిన వర్షం సమయంలో పడిన బారీ పిడుగు పాటుకు గేదె మృతి చెందినట్లు రైతు గొల్లుమంటున్నాడు. కండ్ల ముందటే గేదెపై పిడుగు పడిందని రైతు ఆవేదన చెందుతున్నాడు. దాదాపు ఎనభైవేల రూపాయల విలువగల తన పెంపక గేదె చనిపోవడం వలన తీవ్ర నష్టం జరిగిందని ఆర్థిక సాయాన్ని అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

# మెట్‌పల్లి వార్త



## ఉపాధ్యాయ లోకానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984–1985 సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటుచేసి విగ్రహాన్ని పూర్వ విద్యార్థులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తత్వవేత్తగా సర్వేపల్లి రాధాకృష్ణ సమాజానికి చేసిన మేలు నేటికి ఆదర్శనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సర్వేపల్లి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలందించారని గుర్తుచేశారు. నేటితరం ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆడెపు రాజు, తుల మనోహర్‌రావు, మంజుల, స్వామి, ఫకీర్, రాజురెడ్డి, ఓరిగంటి కొమరయ్య, రవీందర్, ఇమ్మడి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన సామల వెంటయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. మృతుడి కుటుంబానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నిదానపురం దేవయ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి వైస్ ఎంపిపి జూకంటి శిరీష అనిల్‌కుమార్, ఎంపిటిసి సువర్ణ చందు, ఉపసర్పంచ్ కరుణాకర్‌రావు, వార్డ్ మెంబర్లు రఘు, శనిగరం జయరాజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సారంగపాణి, రైతు సమన్వయ సమితి గ్రామశాఖ అధ్యక్షుడు పులి రామిరెడ్డి, శ్రీనివాస్, బిక్షపతి, వెన్నెల సదయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ నూతన తహసీల్దార్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన ఆకుల శేఖర్‌ను బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర ంలో మంగళవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్, పట్టణాధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**-రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో...**

మెట్‌పల్లి పట్టణ నూతన తహసీల్దార్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన ఆకుల శేఖర్‌ను మెట్‌పల్లి రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర ంలో మంగళవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు నిర్మల మహేష్, సభ్యులు బత్తుల లక్ష్మణ్, విజయలక్ష్మి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జడ్పి చైర్మన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యార్థులో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయిలు కృషి చేయాలని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం సమీకృత కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమామునకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే చిన్నారులకు మంచి భవిష్యత్తు నించేది గురువులని అన్నారు. గురుకుల విద్యలో తెలంగాణ దేశానికి అదర్శంగా నిలిచిందని అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందు ఉండాలని అన్నారు. గుణాత్మక విద్యను అందిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ కార్యచరణ సత్పలితాలను ఇస్తుందని అన్నారు. జిల్లా స్థాయిలో



ఉత్తమ ఉపాధ్యాయిలుగా 35 మంది ఉపాధ్యాయిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, రైతు బంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, డిఈవో రమేష్, డిపిఆర్‌వో మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## ఇస్కాన్ అధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో ఇస్కాన్ అధ్వర్యంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ప్రాణనాథ అచ్యుతదాస్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఇస్కాన్ ప్రాణనాథ అచ్యుతదాస్ మాట్లాడుతూ బుధవారం జన్మాష్టమి సందర్భంగా పద్మనాయక కళ్యాణ మండపంలో ఉదయం 6.30 అభిషేకం, 9గంటలకు దర్శన హారతి, గురుపూజ, అనంతరం దర్శనం రాత్రి 9గంటల వరకు ఉంటుందని అన్నారు. 9.30 హరినామ జప యజ్ఞం 10గంటలకు అన్నదాన సేవ, 11 గంటలకు రాజభోగ సమర్పణ, మధ్యాహ్నాం 12గంటలకు రాజ భోగ హారతి, 12.30 నిమిషలకు దర్శనం, సాయత్రం ధూప హారతి, 5గంటలకు భోగ నైవేద్యం, 6గంటలక అభిషేకం, మహా సంకీర్తనం 11గంటలకు నుండి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించబడుతుందని అన్నారు. భక్తులందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భావమయ నిత్యానందదాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కపూర్ గ్రామానికి చెందిన ఆశంపల్లి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబానికి సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సహాయం అందించిన జూలపల్లి మండల బిసి యువ నాయకులు బొద్దుల లక్ష్మణ్‌కి కుటుంబ సభ్యులు, నాయకులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుఉలు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్యా, సర్పంచ్ మహంకాళి తిరుపతి, మండల అధ్యక్షులు అమరగాని శ్రీనివాస్, వేల్పుల గట్టయ్యా, కన్నం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకిషన్ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను పూలమాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ విద్య రంగానికి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు అమితమైన ప్రాధాన్యమిస్తూ తెలంగాణ విద్యార్థులను, భవిష్యత్తుకు బంగారు బాట వేయాలన్న లక్ష్యం సీఎం కేసీఆర్‌ది కార్యరూపం ఇస్తున్న ఉపాధ్యాయ లోకానికి వందనాలన్నారు. ఎమ్మార్వో జావిద్ పాషా, స్థానిక సర్పంచి ఆడెపు శ్రీదేవి రాజుగారు, వైస్ ఎంపిపి జూకంటి శిరీష అనిల్, కాల్వశ్రీరాంపూర్ యువత అధ్యక్షుడు నూనెటి కుమార్‌యాదవ్, పందిళ్ళ యూత్ అధ్యక్షుడు ధర్మల, రవి, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

## మానేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం ఎల్ఎండీ ఆరు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడంతో నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున మండలంలోని మానేరు పరివాహక గ్రామాలు గుండ్లపల్లి, కనగర్తి, మడక, పోత్కపల్లి, రూపు నారాయణ పేట, ఇందుర్తి, గుంపుల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ బి. యాకన్న తెలిపారు. అదే విధంగా భారీ వర్షాలకు మానేరు వాగు విపరీతంగా ప్రవహిస్తున్నది కావున రైతులు కరెంటు మోటార్లు పెట్టడం కోసం పశువుల కాపరులు అలాగే మత్స్యకారులు మానేరు నది వైపు వెళ్ళకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సామ

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా లాలపల్లె గ్రామానికి చెందిన సామ రాజేశ్వర్‌రెడ్డిని నియామకం చేసినట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నియామకం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా సామా మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగిరేయడానికి కృషి చేస్తా అన్నారు. నా నియామకానికి సహకరించిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలిగేడు తహసీల్దార్ జె.స్వర్ణ అన్నారు. రైతుల పంట పొలాల్లో ఉన్న కరెంటు మోటర్ల వద్దకు వెళ్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలిపోయే దశల్లో ఉన్న ఇళ్లల్లో ఉండద్దన్నారు. రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలుపడంతో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లోద్దన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఉపాద్యాయులకు సన్మానం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం నాగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు నాగేపల్లి యూత్ కాంగ్రేస్ ఆద్వర్యంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ఉపాద్యాయుని ఉపాద్యాయులకు శాలువాతో సన్మానించి ఉపాద్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రేస్ అద్యక్షుడు వేగోళపు సంతోష్ బాబు మాట్లాడుతూ ప్రతి పౌరుడు విద్యార్థి దశ నుండే మంచికి చెడుకి వ్యత్యాసాలు తెలుసుకొని, తల్లిదండ్రుల కలలను సాకారం చేసేవిదంగా ఉపాద్యాయులు చెప్పేటువంటి పాఠాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, యూత్ కాంగ్రేస్ నాయకులు నాడెం శ్రీనివాస్, వేగోళపు సందీప్, జాగిరి రమేష్, బండి రాకేష్, పన్నాల రాజేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

## పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని బిజేపి పార్టీ నాయకులు



లగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రగుడు కలెక్టరేట్ బైపాస్‌లో పాడి రైతులు పెద్ద ఎత్తున్న ధర్నా నిర్వహించారు. బిజేపి అధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పాడి రైతులకు లీటరు 4 రుపాయలు ప్రోత్సహం అందిస్తామని హామి ఇచ్చిన ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. హామీతో అన్ని రకాల ధరలు పెరగడంతో ఇబ్బందులు కల్గుతున్నాయని అన్నారు. 56 నెలల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నో సార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన సమస్యలు పరిష్కరం కాలేదని అన్నారు. 15 రోజులలో సమస్య పరిష్కరం కాకపోతే పెద్ద ఎత్తున 10వేల మంది రైతులతో అందోళన చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ రావాలని ధర్న నిర్వహించడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. దాదాపు గంటనర పాటు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రాజిరెడ్డి, వెంకటేశ్వర్, నాయకులు రెడ్డవోయిన గోపి, కాముని వనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాద్యాయుల దినోత్సవం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రోజున డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాద్యా యుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన ఉపాద్యాయులు వేగోళపు సదానందం గౌడ్ ఆద్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ఉపాద్యాయుని ఉపాద్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యా బోధనతోపాటు వ్యక్తిత్వం నిర్మాణంపై శ్రద్ధ వహించాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ - ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో
- అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న జడ్పి చైర్మన్





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యా బోధనతోపాటు వ్యక్తిత్వ నిర్మాణంపై శ్రద్ధ వహించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌లో కలిసి పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ తాను జీవితంలో ఎదగడానికి తల్లిదండ్రులు, గురువులు నేర్పిన విద్యా బుద్దులు కారణమని, వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞతలతో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్, వినూత్న రీతిలో విద్యా బోధనతో మంచి ఫలితాలు సాధించడం వంటి అనేక పరిణామాలను దృష్టిలో ఉంచుకొని 44 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సన్మానించుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గొప్ప పండితుడు, దేశ మొదటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జన్మదినం సందర్భంగా జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలోని 22 పాఠశాలల్లో విజ్ఞాన కేంద్రాలుగా మినీ గ్రంథాలయాలను ఏర్పాటు చేశామని, భవిష్యత్‌లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ ఎక్కువగా ఉన్న ప్రతి పాఠశాలలో మినీ గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించాలంటే వృత్తి పట్ల శ్రద్ధ, విద్యార్థులకు సులువుగా చేరవేసే విధంగా కమ్యూనికేషన్స్ స్కిల్స్ అలవరుచుకోవాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 44 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి వి.హన్మంతు, ఎసిజిఇ ఎం.రాంరెడ్డి, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు జ్యోత్స్నలత, పిఎం షేక్, విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర రెడ్డి అన్ని ఏరియాల జిఎంలతో సిహెచ్‌పిల పని తీరుపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సింగరేణిలోని ఏరియాల వారీగా సిహెచ్‌పిల నుంచి బొగ్గు రవాణాకు సంబంధించిన ఏరియా జిఎంలకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతీ ఏరియాలో కూడా సిహెచ్‌పిల నుంచి బొగ్గు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇందుకు తగిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ఆర్జీ 1 నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిఎం చింతల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, ఎస్ఈ దాసరి శ్రీనివాస్, ఓసిపి 5 ఎస్ఇ శైలేంద్ర కుమార్, ఐఈడి ఎజిఎం ఆంజనేయులు తదితరులున్నారు.

## సిహెచ్‌పిల, హెచ్ఇఎంఎం యంత్రాల

# పని తీరుపై వీడియో కాన్ఫరెన్స్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్ రెడ్డి సిహెచ్‌పిల పని తీరు, హెచ్ఇఎంఎం యంత్రాల పని తీరుపై మంగళవారం అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆర్జీ 2 నుంచి జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, సిహెచ్‌పి ఇన్‌ఛార్జి సదానందం పాల్గొన్నారు. అన్ని ఏరియాల నుంచి రవాణా అవుతున్న బొగ్గు రవాణా క్వాలిటీ, తదితర విషయాలను తెలుసుకొని, బొగ్గు అవసరాల దృష్ట్యా రేకుల పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

# గొల్లపల్లిలో మంత్రి కొప్పుల ప్రజా ఆశీర్వాద యాత్ర

- తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- మంత్రి కొప్పులకు ఘన స్వాగతం పలికిన లొత్తునూర్,బొంకూర్,అబ్బాపూర్ గ్రామాల ప్రజలు
- కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి భారీ చేరికలు పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లొత్తునూర్,బొంకూర్,అబ్బాపూర్ గ్రామాల లలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ వాడ వాడ తిరిగి ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మండలంలోని లొత్తునూర్, బొంకూర్,అబ్బాపూర్ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి కార్యకర్తలు,యూత్ సభ్యులు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతూ రైతుకు సంబంధించిన రైతుబంధు దాదాపు ఒక గ్రామానికి ఒక కోటి రూపాయలు అందిస్తున్నామని,లక్ష మంది ఒంటరి మహిళలకు,7 లక్షల మంది బిడి కార్మికులకు,వృద్దులకు వృద్ధాప్య పింఛన్,కెసిఆర్ కిట్, రైతుభీమా, దళితబంధు, గృహలక్ష్మి, అమ్మ ఒడి పథకం ద్వారా ఆడపిల్లకు 13 వేలు, మగబిడ్డకు 12 వేలు,దివ్యాంగులకు 4 వేలు,వృద్దులకు 3 వేల ఫించన్,24 గంటల కరెంటు,బిసిబంధు,రైతు రుణమాఫీ,రైతుభీమా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు.కాంగ్రెస్‌కు ఓటు వస్తే 3 గంటల కరెంటు వస్తుందని,మూడు గంటల కరెంటు కావాలో 24 గంటల కరెంటు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని,బిజెపి మోటర్లకు మీటర్లు పెట్టమంటోందని,రానున్న రోజుల్లో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.50 సంవత్సరాల కాంగ్రెస్ పాలన,9 సంవత్సరాల బిజెపి పాలనలో అభివృద్ధి శూన్యమని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో, అభివృద్ధిలో దూసుకుపోతుందని,అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రతి ఇంటికి పథకాలను అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొస్కుల జలేందర్,ఎంపిపి నక్క శంకరయ్య, గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్ డా.రాజసుమన్‌రావు,చందోలి ప్యాక్స్, చైర్మన్ వెంకట మాధవరావు, వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లెం రమేష్, మాజీ ఎంపిసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి,మాజీ ఎంపిసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,పట్టణ అధ్యక్షులు పడాల జలేందర్,యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్,యూత్ కన్వీనర్ కిష్టంపేట రాంచందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో వేములవాడ చుట్టూ రహదారులు

- కోరుట్ల, జగిత్యాల, బోయినిపల్లి, హనుమాజీపేటకు నిలిచిన రాకపోకలు

**వేములవాడ ప్రభాతవార్త:** నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వేములవాడ చుట్టూ రహదారులన్నీ జలదిగ్బంధంలో ఉన్నాయి. వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే రహదారిలో మర్రిపల్లి వద్ద ప్రధాన రహదారిపై కాలువనీళ్లు ఉధృతంగా ప్రవహించడంతో ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. జగిత్యాలకు వెళ్లే రహదారిలో శాత్రాజ్‌పల్లి వద్ద రోడ్డుపై నీరు ప్రవహిస్తుంది. దీంతో జగిత్యాల వెళ్లే వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వేములవాడ నుండి హనుమాజీపేట వెళ్లే రహదారిలో శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్, హనుమాజీ పేట వద్ద నక్కవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. వర్షాల వల్ల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన వేములవాడకు వచ్చే దారులు జలదిగ్బంధంలో ఉండడంతో పట్టణ, పరిసరా గ్రామాల ప్రజలు రాజన్న ఆలయానికి వచ్చే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితి దాపురించిందని మండిపడుతున్నారు.ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పాలకులు అధికారులు ఆలోచించి వెంటనే బ్రిడ్జిల నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా వేములవాడ మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.



# అర్విన్‌ట్రీ పాఠశాలలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్ని రంగాలను తీర్చిదిద్దేది కేవలం ఒక ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని అన్నారు. ఈ సంవత్సరం మన ఇస్రో సాధించిన విజయాలను కొనియాడుతూ ఇస్రో శాస్త్రవేత్తలకు బోధించిన ప్రతి ఉపాధ్యాయులను కూడా సత్కరించాల్సిన తరుణమిది అని వారికి ఈ ఉపాధ్యాయదినోత్సవాన్ని అంకితమివ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ తమ గురువులను గౌరవించాలని అన్నారు. మన తొలి గురువు తల్లిదండ్రులని, వారిని ప్రతినిత్యం పూజించాలని అన్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్ర తను సంఘంలో పొందిన గౌరవాల గురించి వివరించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు. విద్యార్థులు గురువుల విశిష్టతలను గూర్చి వివరించిన నృత్యాలు అలరింపించిన పాటలు ఆకట్టుకున్నాయి.




# ఏ బంధు అయినా ఇచ్చేది బిఆర్ఎస్ నాయకులకే

- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఏ బంధు అయినా బిఆర్ఎస్ పార్టీ నాయకులకే వస్తుందని, అది కూడా కొంత మందికే ఇచ్చి అందరికి వస్తుందని భ్రమలు కల్పించి ఓట్లు దండుకొని మరొక సారి మోసం చేయాలని చూస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు ఏదైనా ఇచ్చేది అరకొరనే అని, అది కూడా పేదలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ నాయకులకు లేదా కమిషనర్ ఇచ్చిన వారికి ఇస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. జనాభా ప్రాదిపదికన డివిజన్లలో అర్హులకు ఇవ్వాలని, ఎక్కువ మంది ఉన్న డివిజన్లలో కూడా పది పన్నెండు ఇవ్వడమేంటనీ నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలకు ఆశ చూపి ఓట్లు దండుకొని చేతులెత్తేయడం బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన వద్య అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలిత కార్పొరేటర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే దుస్థితి దాపురించిందని, ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.



# అభివృద్ధి పనుల్లో రిటైర్డ్ ఉద్యోగుల సహకారం తీసుకుంటాం






**- జిల్లా కలెక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రభుత్వానికి సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలను, సహకారాన్ని అభివృద్ధి పనుల్లో తీసుకుంటానని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరానగర్ పెన్షనర్ భవన్‌లో డాక్టర్ సర్వేపల్లి రాదకృష్ణ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల(పించనుదారుల) అనుభవాలను, సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. వృద్ధాప్యంలో వారి పిల్లల ఆదరణ కరువవ్వడం బాధాకరమైన విషయమని, వృద్ధులు పిల్లలకు ఆస్థులు అప్పజెప్పి అనాధలుగా దిక్కులేని వారిగా ఉండకూడదని, చట్టంలో వారికి కల్పించబడిన హక్కులను, సౌకర్యాలు ఏంటి, వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే విషయాలను గురించి ప్రతి ఒక్కరికి తెలియజేసేలా అవగాహన కల్పించే బాధ్యత ప్రతిఒక్కరిదని, దానికి సంబంధించి పుస్తకాలను కూడా వృద్ధులకు అందజేయాలని సూచించారు. చివరగా వివిధ రంగాలలో సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొద్దుల లక్ష్మయ్య, కట్ట వేణుగోపాల్, కట్ట ఆనందం, రామచంద్రం, సుదర్శన్, రామస్వామి, ఇతర రిటైర్డు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**- ఉపాధ్యాయులకు అపూర్వ సన్మానం**




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్ది సమాజానికి ప్రయోజకులుగా చేసేది ఉపాధ్యాయులని, ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక కరీంనగర్‌లోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో ఆదర్శప్రాయంగా ఏర్పాటుచేసినటువంటి అల్ఫోర్స్ గురుపూజోత్సవ్ 2023 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వారి గురువులను ఎల్లప్పుడు గుర్తు పెట్టుకొని వారి యొక్క గొప్పతనాన్ని, అంకిత భావాన్ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి ఘనవిజయాల వైపు పయనించాలని కోరారు. వేడుకలను పురస్కరించుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులకు వినోదాత్మక కార్యక్రమాలను గమ్మత్తుగా నిర్వహించారు. పుష్పగుచ్చాలతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేసి సంచలనాత్మక ఫలితాలు సాధిస్తున్న డాక్టర్ వి.నరేందర్‌రెడ్డికి ఉపాధ్యాయులందరూ జ్ఞాపికను, పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో విచ్చేయడమే కాకుండా వారి తరగతులకు వచ్చి బోధించే ఉపాధ్యాయుల పలు విషయాలను విద్యార్థులు సైతం చాలా అవలీలంగా బోధించి శభాష్ అనిపించుకున్నారని, సుమారు 250 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో విచ్చేసి తోటి స్నేహితులకు పలు విషయాలను ఉపాధ్యాయులు బోధనను అనుసరించి బోధించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. వేడుకలలో భాగంగా పలువురు ఉపాధ్యాయులు ప్రదర్శించిన నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత హెరిటేజ్, ఎక్స్‌ప్లోరిక, ఐరీష్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు మాట్లాడుతూ.. అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైందని, దేశ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్క శక్తి ఉపాధ్యాయునిదే అని, మనం ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నామని, మనం మన కర్తవ్యాన్ని గుర్తుంచుకొని, దానికి అనుగుణంగా అడుగులు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి వారి అనుభవాలు పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాధాన్యతను, విలువలను వారి వారి మాటలో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, డైరెకటర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, రితేష్ మెహత, శ్రీకర్, శర్మిష్ట, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 5, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను చాలా ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తృతీయ సంవత్సర విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రేవడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగంలో సమాజంలో గురువుకు ఉన్న స్థానం గొప్పదని, గు అంటే చీకటి, రు అంటే పోగొట్టేది అని మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవారు గురువు అని, గురువును దైవంలాగా ఆరాధించే గొప్ప సంస్కృతి అని కొనియాడారు. విద్యార్థినులలో ఉన్న బోధనా నైపుణ్యలను మెరుగు పరచడానికి సెల్ఫ్ గవర్నమెంట్ డేని నిర్వహించామని, ఇలాంటి కార్యక్రమాలు భావితరాల ఉపాధ్యాయులందరికీ ఉపయోగపడుతుందని చెప్పారు. వేడుకలలో కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకబృందం, తృతీయ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.




కరీంనగర్ వార్త

# బ్లూ బెల్స్ హై స్కూల్‌లో కృష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా బంతిపూలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్‌రెడ్డి రాదాకృష్ణులు విగ్రహానికి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులందరూ కృష్ణ, గోపిక వేషదారణలతో అందంగా ముస్తాబయి అందరిని అలరించారు. చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. అనంతరం ఉట్టి కొట్టే ఉత్సవంలో చిన్ని కృష్ణులు పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన చిన్నారులకు ప్రిన్సిపాల్ బహుమతులు ఇచ్చారు. తరువాత ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చివరగా ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రంమలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాన్సన్ కోర పాఠశాలల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగరంలోని జాన్సన్ కోరా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు వారి అనుభవాలని తమ తోటి




విద్యార్థులతో, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. పాఠశాల యాజమాన్యం తమ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను శాలువా, పూలమాల, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి విధిని నిర్వర్తించారని, ముందు తరాలకు మార్గదర్శకంగా నిలవాలని పేర్కొన్నారు. అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన చిన్నారులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు.

# భగవతిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు కార్యక్రమాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోను పూలదండతో అలకరించి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల విశిష్టతను గురించి వివరిస్తూ వారికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ చేసిన నృత్యగానాలు అందరినీ ఆకట్టుకోగా, పలువురు విద్యార్థులు గురువుల గొప్పదనాన్ని ఉపన్యసించారు. అనంతరం ఉపాధ్యాయులందరికీ పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి సన్మానం చేసి, పూలు పండ్లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. ముందుగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంఓలు తెలియజేస్తూ ఈఉపాధ్యాయ దినోత్సవాన్ని ఇటీవల చంద్రయాన్-3 విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు అంకితం చేస్తున్నామని, నాణ్యమైన విద్యదేశ పురోభివృద్ధికి సహకరిస్తుందని తెలియజేశారు.



# వీధి వ్యాపారులు రుణాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వీధి వ్యాపారులు రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. పట్టణ పేదిరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి స్వానిధి సే సమృది ఋణాలు పొందుతున్న వివిధ పథకాల పట్ల వీధి వ్యాపారులకు లబ్ధి చేకూర్చుటకు సామాజిక ఆర్థిక శిబిరంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వామి సే సమృద్ధి రుణాలు పొందుతున్న వ్యాపారులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, బ్యాంక్ మేనేజర్లు దొరస్వామి నాయుడు, రాకేష్, సిఎల్ఆర్పిలు, ఆర్పీలు, విధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ సామాజిక తనిఖీని నిర్వహించిన డిఆర్డివో శ్రీనివాస్

రుద్రంగి, ప్రభాత వార్త:
రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధీ హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై అధికారులు సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించగా డిఆర్డివో శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డివో మదన్ మోహన్, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. 2021 మార్చి నుండి 2023 మార్చి వరకు ఉపాధీ హామీ పథకంలో భాగంగా చేపట్టిన వివిధ రకాల పనుల వివరాలను అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాల్లో చేపట్టే ఉపాధీ హామీ పనుల పూర్తి బాధ్యత కార్యదర్శిలే వహించాలని అన్నారు. ఉపాధీ హామీ పనులు చేపట్టిన తర్వాత పంచాయతీ కార్యదర్శులు కూలీల నుండి తప్పకుండా మాస్టర్ సంతకాలు తీసుకోవాలని, ఎప్పకప్పుడు పేమెంట్ చేయాలని అన్నారు. ప్రతి నెల నాలుగో శుక్రవారం దివాస్ నిర్వహించి కూలీలకు, గ్రామస్థులకు సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. సుస్థిర ఆస్తుల కల్పనలో భాగంగా ఉపాధీ హామీ పనులు చేపట్టడం జరుగుతున్నందున వివిధ శాఖల అధికారులతో ఎస్ఓసి తీసుకుని పనులు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీలో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో అధికారులు దృష్టికి తీసుకెళ్ళగా సవరించుకోవాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి రికవరీ, జరిమానా విధించారు. మండలంలో 2 కోట్ల 84 లక్షల పనులు చేపట్టడం జరిగిందని, 21వేలు జరిమాణ విధించడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డివో మదన్ మోహన్, విజిలెన్స్ ఆఫీసర్ రామారావు, ఎంపిపి గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య, వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, ఎంపిడివో శంకర్, ఎంపివో సుధాకర్, ఏపిఓ రాజయ్య, ఎస్ఆర్పిలు రంజీత్, ఈసి అశ్వని, టిపి ధనుంజయ్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా జమ్మికుంట వాసవి వనిత క్లబ్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు చేశారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వాసవి వనిత క్లబ్ సభ్యులు జమ్మికుంట పట్టణంలో ఉపాధ్యాయులకు సన్మానంచేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షురాలు మద్ది లావణ్య సంపత్ మాట్లాడుతూ.... వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ సేన్ గుప్త జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మొదటి వారంలో వివిధ సేవా కార్యక్రమాలు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారిని సన్మానించడం ఆనవాయితీగా వస్తుందని అందులో భాగంగానే మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయురాలు అయిత రాధిక ను వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని ఆమె తెలిపారు. వాసవి వనిత క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రసేన్ గుప్తా మొదలుపెట్టిన ఈ వ్యవస్థ నేడు లక్షమంది సభ్యులతో సుమారు రెండు వేల క్లబ్‌లతో విశేష సేవలు అందిస్తుందని, భవిష్యత్తులో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని ఆమె తెలిపారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఏబూసి శ్రీనివాస్ ను సన్మానించిన మంత్రి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన ఉపాధ్యాయుడు ఏబూసి శ్రీనివాస్ కు బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ బి. గోపి చేతుల మీదుగా అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏబూసి శ్రీనివాస్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏబూసి శ్రీనివాస్ తన తోటి ఉపాధ్యాయులు సమాజ భాగస్వామ్యంతో పాఠశాలను అభివృద్ధి పరిచి, విద్యార్థుల సంఖ్యను పెంచిన విధానాన్ని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ పాఠశాల అభివృద్ధికి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డును పొందిన సందర్భంగా ఏబూసి శ్రీనివాస్ ను గ్రామస్థులు అభినందించారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

రుద్రంగి, ప్రభాత వార్త:
రుద్రంగి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు రుద్రంగి లయన్స్ క్లబ్ కు చెందిన లయన్ మరిపల్లి అంతయ్య, లయన్ గడప రఘుపతి రావు, లయన్ అంబటి శంకర్, లయన్ బండి యాదగిరి లను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మంచె రమేష్, జిల్లా క్యాబినెట్ సభ్యులు లయన్ తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, లయన్ కర్నబత్తుల దేవేందర్ రావు, లయన్ తీగల శశిధర్ రావు వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మంచె రమేష్ మాట్లాడుతూ... భవిష్యత్తు అంతా విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యతలను చేపట్టిన మన క్లబ్ కు చెందిన నలుగురు ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని, ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను మోస్తున్న ఉపాధ్యాయులను సన్మానించి వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అన్నారు. జిల్లా క్యాబినెట్ సభ్యులు లయన్ తీపి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతలను ఉపాధ్యాయులు ఎల్లవేళలా నిర్వహిస్తూ దేశ భక్తిని పెంచుతూ ఉత్తములుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## శివాలయ నిర్మాణానికి ఒక లక్ష 16వేల రూపాయల విరాళం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో గల అతి పురాతన శివాలయం శిథిలావస్థలో ఉన్న దృష్ట్యా కొత్త ఆలయ నిర్మాణం కోసం హన్మకొండ జిల్లా గుడేప్పాడు గ్రామానికి చెందిన కాంతాల లిఖిత-సురేందర్‌రెడ్డి మంగళవారం చెల్పూర్ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రధాన పూజరి బస్మాంగి శంకరయ్యకు ఇక లక్ష 16 వేల రూపాయల చెక్కును ఆలయ పేర అందజేసిన అర్చకులు తెలిపారు. చెల్పూర్ గ్రామానికి బొబ్బల భగవాన్‌రెడ్డి కూతురి కుమారుడైన సురేందర్‌రెడ్డి దంపతులు ఈ విరాళాన్ని అందజేయడం పట్ల హుజురాబాద్ మండల ఎంపిపి ఇరుముల్ల రాణి-సురేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్, ఆలయ ధర్మకర్తలు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక కోటి 25లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ఈ శివాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఇప్పటికే 25లక్షల రూపాయల సాంక్షన్ లెటర్‌ను ఇప్పించడం జరిగిందని ఆలయ పూజరి శంకరయ్య తెలిపారు.

## వీణవంకలో 58మి.మి.ల వర్షపాతం నమోదు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఉపరితల ద్రోణి ప్రభావంతో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజామున వీణవంక మండల కేంద్రంలో 58మి.మి.ల వర్షపాతం నమోదు కాగా, హుజురాబాద్ మండలం బోర్నపల్లిలో 35.5, జమ్మికుంటలో 35.5, కొత్తపల్లి, ధర్మారంలో 28.5 మి.మి.ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. హుజురాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుంటున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న ముసురు వల్ల పశువులు, గొర్రెలు, మేకలు ఆరుబయటకు వెళ్లకుండా కొట్టాలకు పరిమితమైపోయాయి. ఆర్టిసి బస్సులు యధావిధిగా నడిచాయి.

## వరద కాలువలో దూకిన మహిళను కాపాడిన మల్యాల పోలీసులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల క్రాస్ రోడ్డు వెళ్ళే దారిలోని వరద కాలువ వద్ద ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంకు చెందిన మెట్‌పల్లి గంగమ్మ (46) అనే మహిళ అనారోగ్య బాధతో వరద కాలువలో దూకగా స్థానికులు 100కు సమాచారం అందించగా మల్యాల బ్లూకోర్ట్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను కాపాడారు. ఇదే సమయంలో స్థానికులతో పాటు నూకపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ (ఆర్మీ) బ్లూ కోర్టుసిబ్బందికి సహకరించి వరద కాలువ లో పడి ఉన్న మహిళను వెంటనే అంబులెన్స్ లో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా మహిళను కాపాడిన బ్లూకోట్ ఇంచార్జీ సిబ్బంది భాస్కర్ (హెడ్ కానిస్టేబుల్), మహిళ కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్ సురేష్, హోంగార్డ్ సంపత్ లను మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, మల్యాల ఎస్ఐ తీగల అశోక్ అభినందించారు.

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో చేరికలు

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్, శంకర్, కత్తెరసాల బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే చందర్ మంగళవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలు సంక్షేమాన్ని చవి చూస్తున్నాయని అన్నారు. సిఎం



కెసిఆర్ నేతృత్వంలో ప్రతీ ఇంటికి సంక్షేమం చేరిందని అన్నారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను పకడ్బందీగా సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ జనగామ కవితా సరోజిని, నాయకులు గంగ శ్రీనివాస్, జనగామ నర్సయ్య, తోకల రమేష్ తదితరులున్నారు. జనగామ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి పూర్వ వైభవం తెస్తా అని ఎమ్మెల్యే చందర్ అన్నారు. ఆలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సుమారుగా 50లక్షల నిధులతో అభివృద్ధికి కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని, దాతు శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, గంగ శ్రీనివాస్, జనగామ రాజనర్సు, తోకల రమేష్ తదితరులున్నారు.

# అభివృద్ధిలో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలుపుతున్న సిఎం కెసిఆర్

**- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ -**

**న-బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక**

**ముత్తారం, ప్రభాతవార్త.**

అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా సిఎం కెసిఆర్ నిలుపుతున్నారని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు దామ మల్లేష్, పులిపాక శ్రీనివాస్, చొప్పరి సమ్మయ్య బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నుంచి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ ఎఎంసి చైర్మన్ నాంసాని



సమ్మయ్య, గట్టు రమేష్, నిమ్మతి రమేష్, దాగేటి రమేష్, మెంగాని తిరుపతి, దాసరి రవి తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సదయ్య

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తారుపల్లి గ్రామానికి చెందిన గజనవేన సదయ్య నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ ఒక ప్రకటనలో తెలిపారు. తన నియమకానికి కృషి చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావుకు, మాజీ ఎంపిపి గోపగోని సారయ్యగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. వచ్చే ఎన్నిక లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి కార్యక ర్తలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. నాపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ అధినాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ ఉపాధ్యాయునికి సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ ఉపాధ్యాయులు, విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్‌ను, ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కస్తూరి లక్ష్మణ రావును పూర్వ విద్యార్థులైన ముచ్చకుర్తి రమేష్, నజీముద్దీన్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీముద్దీన్, రామగుండం నియోజక వర్గ జనరల్ సెక్రటరీ ముచ్చకుర్తి రమేష్, పెద్దపల్లి కాంగ్రెస్ బిసి సెల్ జనరల్ సెక్రటరీ మరీదు, నాయకులు మురళీకృష్ణ గౌడ్, నరసింహా రెడ్డి, ప్రకాశం, కంది ఆంజనేయులు తదితరులున్నారు.

# సమాజంలో ఉన్నతమైన గౌరవం టీచర్లకే దక్కుతుంది

**-ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సమాజంలో ఉన్నతమైన గౌరవం టీచర్లకే దక్కుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్థానిక కల్యాణ్ నగర్‌లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో జరిగిన టీచర్స్ డే వేడుకలకు ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం పరితపిస్తున్న టీచర్ల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం మార్గం వేసే గురువులకు ప్రతీ రోజు పాదాభివందనం చేసే పద్ధతిని విద్యార్థులు పాటించాలని ఆయన సూచించారు. అనంతరం ఆపిల్ కిడ్స్ టీచర్లను శాలువా, జ్ఞాపికలతో ఎమ్మెల్యే చందర్ సత్కరించారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, పాఠశాల నిర్వహకురాలు సునీత తదితరులున్నారు.

# అనుమతులు లేకుండా సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**



అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో జరిపే సమావేశాలకు, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి మండలంలోని ప్రజా ప్రతినిధులను కోరారు. మంగళవారం ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌లో ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అల్లర్లకు తావులేకుండా ప్రతీ ఒక్కరు సహకరించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతీ ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. ఎవరైనా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలనుకుంటే వారు తప్పనిసరిగా ముందస్తు పోలీస్‌శాఖ అనుమతి తీసుకోవాల్సిందేనని, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని పోలీస్‌శాఖ ఆదేశాలను పట్టించుకోకుండా డీజేలు ఉపయోగిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండ లంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, జమ్మికుంట గ్రామీణ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఉపాధ్యాయులకు యువజన కాంగ్రెస్ నేతల సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త.**



మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి, ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, పూలబొకే అందజేసి, ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ, యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చొప్పరి సది, యువజన కాంగ్రెస్ నాయకులు సంగెం వంశీ, బైరి రాజు, సాదా స్వామి, బోగం విజయ్, బండెల కుమార్, చొప్పరి రాకేష్, చొప్పరి రంజిత్, నీరటి అంజి, కలవ పవన్, తుమ్మల వెంకటేష్, కుక్కల సంతోష్, మెట్టు రాకేష్, శీల సంతోష్, సీనియర్ నాయకులు జంగ సమ్మయ్య, మూగ రవీందర్, కలవేన సది, కుక్కల మల్లేష్, చొప్పరి రాజయ్య, తుమ్మల సది, మాదాసి రవి తదితరులున్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలల సుల్తానాబాద్‌లో సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, మిఠాయిలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ రీజనల్ చైర్పర్సన్ ఎల్లంకి రాజన్న, జోన్ చైర్మన్లు అల్లంకి లింగమూర్తి, బాదం వాణి, అధ్యక్షులు కాసం సత్యనారాయణ, యంసాని రమాదేవి, ప్రధాన కార్యదర్శులు రామిడి రవీందర్, కొమురవెల్లి వసుధ, కోశాధికారులు అల్లంకి హరీష్ కుమార్, జెకెట్టి సుమ, కొమురవెల్లి అన్నపూర్ణ రమేష్, ఉపాధ్యక్షులు తొడుపునూరి రాజేంద్ర ప్రసాద్, పైడ ఆంజనేయులు, పుల్లూరి రమేష్, వాసవి క్లబ్ సభ్యులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త.**





మండలంలోని హరిపురం, లక్కారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి, ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎన్ఎస్‌యువి నాయకులు చెనవేన సాయి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు చెనవేన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అనుముల రాజేందర్, ఎండి.మహమ్మద్ ఇజాజ్, మునిగంటి రాజేందర్, మెంగని వివేక్ తదితరులున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఆవార్డుల ప్రధానం

**చొప్పదండి ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఆవార్డులను ప్రధానం చేశారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్‌థెరిస్సా పాఠశాల ఉపాధ్యాయులు కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్, మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్‌మీడియం పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతిలకు ఆవార్డులను ప్రధానం చేశారు. ఈ మేరకు కరీంనగర్ కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించిన ఆవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖమంత్రి గంగుల కమలాకర్, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్, మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా కలెక్టర్ గోపి, జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ తదితరులు వీరిని ఘనంగా శాలువాతో సన్మానించి మెమోంటో బహుకరించి ప్రశాంసపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆవార్డుగ్రహీతలు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఈ ఆవార్డులు రావడం గర్వంగా ఉందని దీనివల్ల మరింత బాద్యత పెరిగిందన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి వారి ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

## వీణాధరిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధకృష్ణ జన్మదినం సందర్బంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులు తమకు విద్యబోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ సర్వేపల్లి రాదకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బోధన బోధేనతర సిబ్బందిని ఆయన ఘనంగా సత్కరించి మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, ఆంజనేయులు, చంద్రశేఖర్, మహేందర్, మధుసుదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, సౌమ్య, తేజ, లక్ష్మిమాల, తదితరులు పాల్గోన్నారు.

## రాష్టస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే నెట్‌బాల్ సీనియర్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. కరుణ తెలిపారు. ఈ మేరకు ఈనెల 9నుండి 11 వరకు నిర్మల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన కె. శేఖర్, ఎం. శ్రీహరి, వి. వైష్ణవి, ఎం. అంకిత ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 4న నగునూర్ క్రీడా ప్రాంగాణంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజకల్ డైరెక్టర్ కొమురోజు క్రిష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

## విజ్ఞాన అభివృద్దిలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం

**- సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త:**
విద్యార్థి విజ్ఞాన అభివృద్దిలో ఉపాధ్యాయ పాత్ర ఎంతో కీలకంగా నిలుస్తుందని సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డిఅన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో డా. సర్వేపల్లి రాధకృష్ణన్ జన్మదినం సందర్బంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గురుతరమైనదని తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయునికే కీర్తి దక్కుతుందని అన్నారు. సమాజంలో ఉన్నతమైన విద్యార్థులను తయారు చేసే శక్తి గురువుకే ఉంటుందని అన్నారు. ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కో ఆర్డినేటర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## క్రిష్ణవేణి పాఠశాలలో క్రిష్ణాష్టమి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీ క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో క్రిష్టాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాదారణతో పలువురిని ఆకట్టుకున్నారు. కృష్ణుడు ఉట్టికొట్టే సన్నివేశం చూపరులను ఆకట్టుకుంది. అంతకుముందు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లింగారావు, ఉపాధ్యాయులు మేడి శంబయ్య, తదితరులు పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త

## భవిత ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు చేస్తున్న భవిత ఉపాధ్యాయులను తెలుగు బాష పండిత సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జన్మదినం సందర్బంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా వారిని ఘనంగా సన్మానించారు. హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ భవిత ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ కొట్టెకోల పద్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యాబోధన చేయడం వారి మానసిక స్థితిగతులను అర్థం చేసుకుని ఆ విద్యార్థులతో సామర్థ్యాఆలను పెంపు చేసేందుకు ఈ ఉపాధ్యాయులు చేసే కృషి అభినందనియమని వారి సేవలను కొనియాడారు. ప్రతి మానసిక వికలాంగ విద్యార్థులలో మీరు అందించే చైతన్యం స్పూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుబాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పవన్‌కుమార్, భవిత ఆయా లత తదితరులు పాల్గోన్నారు.

## చొప్పదండి సింగిల్ విండోకు ఉత్తమ ఆవార్డు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు 2021-22 సంవత్సరానికి సుభాష్‌యాదవ్ బెస్టు ఫార్‌ఫర్‌మెన్స్ ఆవార్డు లభించింది. 2017-18 సంవత్సరంలో మొదటి ఆవార్డు 2018-19లో ద్వితీయ ఆవార్డు, 2019-20 లో తృతీయ ఆవార్డు లభించింది. సింగిల్‌విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి సంఘ ఆవరణలో సమావేశాన్ని నిర్వహించి 2021-22 సంవత్సరానికి నఫ్‌స్కోబ్ సుబాష్‌యాదవ్ ఉత్తమ ఆవార్డు లభించడం ఎంతోగర్వంగా ఉందని అన్నారు. ఈ ఈ ఆవార్డును రాజస్థాన్ రాష్టంలోని జైపూర్ రాజధాని ఆశ్రమ్ మార్గ్ జిల్లాలోని జైపూర్‌లో సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి సంఘం కార్య ముఖ్య నిర్వహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డిలు అందుకున్నారు. ఈ సమావేశంలో ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, నాంపెల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, దుర్గం పద్మ, బండారి కొమురయ్య, కల్లెం లక్ష్మారెడ్డి, కోస్నా తిరుపతిరెడ్డి, రెవెల్లి బాలయ్య, మంగళరాపు మల్లారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## విశ్రాంత అధ్యాపకుడికి సన్మానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జాతీయ ఉపాద్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విశ్రాంత అధ్యాపకులు జైశెట్టి రమణయ్యను జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, వీరబత్తిని శ్రీనివాస్, కమటాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రసమయన్న గులాబి దళంలోకి భారీ చేరికలు

**- కండువాలు కప్పి ఆహ్వానించిన మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామంలోని కాంగ్రేస్,బిజేపి పార్టీలకు చెందిన యువకులు సోమవారం రసమయన్న దళం గులాబి పార్టీలో బారీగా చేరారు. మండలంలోని క్యాంపు కార్యలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారది చైర్మన్ ,మానకొండూర్ శాసన సభ్యులు డా. రసమయి బాలకిషన్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా ,గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్బంగా యువకులు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అబివృద్ధి చెందిదని, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేస్తున్న అబివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.



# పోచమ్మతల్లి భక్తులకు తప్పని తిప్పలు...





- తలెత్తితే తాకే పందిళ్లు... కాలేస్తే జారేలా బురద...
- భక్తులకు శాపంగా మారిన అధికారుల నిర్లక్ష్యం..?
- క్యూలైన్లలో భక్తుల తోపులాట...

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయం శ్రీబద్దిపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చేందుకు వచ్చిన భక్తులకు సమస్యలు దర్శనమిస్తుండడంతో భక్తులు ఆవేదన చెందుతున్నారు. రాజన్నను దర్శించుకున్న అనంతరం బద్దిపోచమ్మ తల్లిని దర్శించుకోవడం ఇక్కడ ఆనవాయితీ. బద్దిపోచమ్మ ఆలయం అభివృద్దిలో ఉండగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారుల తాత్కాలిక క్యూలైన్లతో పాటు పందిళ్లు ఏర్పాటు చేశారు. అయితే పందిళ్లు కిందికి కట్టిం ఉండడంతో క్యూలైన్లలో నిలబడిన భక్తులకు తాకుతూ ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా ఆలయ పరిసరాల్లో వర్షపునీరు చేరి చిత్తడిగా మారడంతో బురదలో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తలెత్తుతోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కావడంతో భారీ సంఖ్యలో మహిళలు బోనాలతో తరలిరావడంతో సుమారు కిలోమీటర్ల మేర క్యూలైన్‌లో భక్తులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా గంటల తరబడి క్యూలైన్ ముందుకు సాగకపోవడంతో భక్తుల మధ్య తోపులాట జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. బోనాలతో మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకునేందుకు వేచి ఉండగా తోపులాటలో అనుకోకుండా ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని భక్తులు మండిపడుతున్నారు. ఆలయ అధికారుల నిర్లక్ష్యం భక్తుల పాలిట శాపంగా మారిందని పలువురు నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంజనీరింగ్ శాఖలో అవినీతి జరుగుతుందని ఆరోపించారు.

## ధరణి లాడ్జ్‌లో భక్తుల బంగారం, నగదు, ఫోన్లు చోరీ...

- మాకు సంబంధం లేదంటున్న లాడ్జి నిర్వాహకులు
- నిర్వాహకులపై అనుమానం వ్యక్తం చేస్తున్న భక్తులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :







వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దర్శనానికి ఆదివారం వచ్చిన వరంగల్ జిల్లా నర్సంపేట గ్రామానికి చెందిన భక్తులు రామంధిర్ వీధిలోని ధరణి లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. మంగళవారం బద్దిపోచమ్మ మొక్కులు చెల్లించుకొని తిరిగి వచ్చి చూడగా వారి గదికి తాళం తీసి సామానులు లగేజ్ సంచులు చిందరవందరగా పడి ఉన్నాయి. అందులో నుండి అర తులం బంగారం, రెండు మొబైల్ ఫోన్లు, సుమారు 20 వేల రూపాయలు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. భక్తులు పోలీసులకు సమాచారం అందించారు. లాడి నిర్వాహకులను సంప్రదించగా మాకు సంబంధం లేదని సమాధానం చెప్పారని భక్తులు వాపోయారు. కాగా లాడ్జి నిర్వాహకులపై భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి ఘటనపై బాధితులను పోలీసులను ఆశ్రయించారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



డాక్టర్ సర్వేపల్లి జయంతిని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల వేష ధారణలో తరగతి గదులకు వెళ్లి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు ఎంతగానో అలరించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ అనంతరెడ్డి మహేష్ అధ్యాపకులను శాలువాతో సన్మానించారు.

## వేములవాడలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు విద్యార్థులు పాల్గోన్నారు.

# వేములవాడ వార్త

## మండల గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా గుగ్గిళ్ళ భరత్‌గౌడ్ నియామకం...

తంగళపల్లి, ప్రభాతవార్త :




తంగళపల్లి మండల గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా సారంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ భరత్‌గౌడ్ నియామకం అయ్యారు. యూత్ అధ్యక్షుడిగా భరత్‌గౌడ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని గౌడ సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్‌గౌడ్, జిల్లా గౌడ సంఘం యువజన విభాగం అధ్యక్షులు వంగ మల్లేశంగౌడ్, గౌడ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, కందుకూరి రామాగౌడ్, కొత్త సంతోష్‌గౌడ్, వేణు, అజయ్, అభినయ్, రాము, యోగి, వినయ్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఆర్థికసాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పశుగ్రాసం కింద తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్, నేరెళ్ళ, గండిలచ్చపేట, బస్వాపూర్, కస్బేకట్కూర్, అంకుసాపూర్ గ్రామాలలో బహువార్షిక గడ్డి పెట్టిన ఏడుగురు పాడి రైతులకు 3000 చొప్పున ఏడుగురికి 21 వేల రూపాయలు, పాల ఉత్పత్తిదారుల పిల్లలకు 800 చొప్పున 27 మందికి 21600 రూపాయలు ఏఎంసి అగ్రహారం మేనేజర్ గట్టు రవీందర్, అసిస్టెంట్ మేనేజర్‌ఉచ్చిడి రాజిరెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు న్యాలకొండ అనంతరెడ్డి, భానుచందర్‌రెడ్డి, అధ్యక్షులు మహిమల మోహన్‌రెడ్డి, డైరెక్టర్ గుర్రం మాధవరెడ్డి, రైతులు మహిమల శ్రీనివాస్‌రెడ్డి, నల్లవేని చంద్రం, సెక్రటరీ శ్యాగ ప్రసాద్, టెస్టర్ బొలవేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణి

**సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు ప్రవేశపెట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను లోనవెల్లి ప్రైమరి హెల్త్ సెంటర్‌లో మంగళవారం రోజున గర్భిణి మహిళలకు వైద్య సిబ్బంది పంపిణి చేశారు. గర్భిణి మహిళలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని విధంగా శిశు సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాప్‌నర్స్ విశ్వవాణి, నర్స్ భూదేవి, లాల్ సింగ్, ఆశా కార్యకర్తలు విశాఖ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరిని ఉన్నతస్థాయికి తీసుకెళ్లే దైవం ఉపాధ్యాయుడు

## - కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పాతపెన్షన్ విదానం అమలు చేస్తాం

మంథని - ప్రభాతవార్త



సమాజంలోని ప్రతి ఒక్కరిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లటానికి ఉపాధ్యాయుడు చేసే కృషి దైవంతో సమానమనమి అలాంటి ఉపాధ్యాయులను సన్మానించుకోవటం ఎంతో సంతోషకరమని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే సిపిఎస్ విధానాన్ని తీసేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూచ్‌రాజ్‌పల్లిలోని మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలతో పాటు మండల పరిషత్తు బాలికల పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లటానికి ఎంతో కృషిచేస్తాడని ఎంత పెద్దవారైనను ఒక ఉపాధ్యాయుడు మలిచిన వ్యక్తేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు 317 జివో ద్వార చాలా నష్టపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 317జీవోను రద్దుచేసి వారికి న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల డిమాండ్ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. విద్యార్థుల జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు ఉపాధ్యాయుడని నేటి బాలలే రేపటిపౌరులు ఆ పౌరులను బాధ్యతయుత వ్యక్తులుగా వారి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకులుగా ఉండేవారే ఉపాధ్యాయులని ఆయన అన్నారు. మంథని ప్రాంతం విద్యానిలయంగా ఉందని మంథని నియోజకవర్గంలో మంథని, మహాదేవపూర్‌లో డిగ్రీకళాశాల అన్ని మండలాల్లో జూనియర్ కళాశాలలు అదేవిధంగా ఇక్కడ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ, హార్టికల్చర్ కళాశాల, జెఎన్‌టియు కళాశాల, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, మోడల్‌స్కూల్స్ లాంటివి అనేక విద్యాసంస్థలు తీసుకురావటం జరిగిందన్నారు. చదువుకున్న ప్రతి వ్యక్తికి ఇక్కడే ఉద్యోగం వచ్చేలా చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసేవిధంగా కృషిచేస్తామన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మంథని ప్రాంత విద్యార్థులకు విద్యనందిస్తు వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# తాహసీల్దార్‌కు సమ్మెనోటీసు అందించిన అంగన్‌వాడీ ఉద్యోగులు

మంథని - ప్రభాతవార్త



అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 11వ తేదీనుండి అంగన్‌వాడీ ఉద్యోగులు ఏఐటియుసి కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలోకి వెలుతున్నట్లు పేర్కొంటు మంగళవారం తాహసీల్దార్‌కు అంగన్‌వాడీ ఉద్యోగులు నోటీసు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని, గ్రాడ్యూటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంపు చేయాలన్నారు. ఈనెల 11నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగేసమ్మెల్యే అంగన్‌వాడీ ఉద్యోగులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు సుగుణ, సునిత, వరుణ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు అందుకున్న మంథని ఉపాధ్యాయులు

మంథని - ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మంథని మండలంలోని ఉప్పట్ల పాఠశాలకు చెందిన వేల్పుల సంగీత, మంథని బాలికల పాఠశాలకు చెందిన వేణుగోపాలస్వామిలకు మంగళవారం జిల్లాకేంద్రంలో జడ్పీ చైర్మన్ పుట్ట మదు అవార్డు అందించి సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై వీరిని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, పిఆర్‌టియు నాయకులు రఘుబాబు, రమేష్ , శ్రీనివాస్, సూర్యప్రకాశ్, సంతోష్‌కుమార్, నాగరాజు, ఉమామహేష్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ,జిల్లావిద్యాధికారి మాదవి తదితరులు పాల్గొన్నారు. అవార్డు రావటంతో మరింత బాధ్యత పెరిగింది

**- ఉత్తమ ఉపాధ్యాయురాలు సంగీత**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు రాలిగా తనకు అవార్డు రావటం పట్ల వృత్తి పట్ల నాకు మరింత భాధ్యత పెరిగిందని ఉత్తమ ఉపాధ్యాయురాలు వేల్పుల సంగీత అన్నారు. గతంలో జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో రాష్ట్రస్థాయికి తాను తయారు చేసిన టిఎల్ఎం ఎంపిక కావటం జరిగిందని ఆమె తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ద్వార పరిపూర్ణమైన విద్యాబోధనతో మంచి పౌరులను సమాజానికి అందించినపుడే ఉపాధ్యావృత్తికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు.

# మంథనిలో హీలీ ఫ్రీక్వెన్సీ థెరపీ కేంద్రం ప్రారంభం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని రాఘవులు నగర్‌లో మంత్రపురి ఫ్రీక్వెన్సీ థెరపీ హెల్త్‌కేర్ సెంటర్ ను ప్రముఖ వైద్యులు రవి నారాయణ సోమవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వ్యాధి ఏదైనా ఆనారోగ్య లక్షణాలు ఏమైన సరే సైన్సు ఆధ్యాత్మికతతో మిళితమై అన్ని రకాల శారీరక భావోద్వేగ ఆధ్యాత్మిక రుగ్మతలను దూరం చేయటానికి హీలీఅనే వైద్యపరికరం వెనుక ఉన్న టెక్నాలజీని వివరించారు. హీలీ టెక్నాలజీతో కలిగే లాభాలను ఫ్రీక్వెన్సీ థెరపీ ద్వార అందించే చికిత్సను వివరించారు. నేటి తరుణంలో ప్రతి ఇంటిలో హీలీ పరికరం ఉండాల్సిన అవశ్యకతను తెలిపారు. దీనిని మంథని ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం మంథనిలో హెల్త్‌కేర్ సెంటర్‌ను ప్రారంభించామని ఇక్కడ ఉచిత సేవలను వాడుకోని చికిత్సపైన అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సెమినార్ నిర్వాహకులు ఇనుముల సతీష్, ఉప్పట్ల శ్రీనివాస్, బడికెల నర్సయ్య, శ్రావణ్, రావికంటి సతీష్, రవిందర్, సిలివేరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# మంథనిలో భారీ వర్షం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. దాదాపు గంటసేపు కురిసిన భారీవర్షంతో పట్టణంలోని రోడ్లన్ని జలమయమైపోయాయి. డ్రైనేజీలు పొంగిపోర్లటంతో లోతట్టు ప్రాంతంలోని ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. బస్టాండ్ ప్రాంతమంతా జలమయంగా మారింది. ప్రయాణికులు బస్సులు ఎక్కటానికి దిగటానికి ఇబ్బంది పడ్డారు. పట్టణంలోని సత్యసాయి నగర్‌తో పాటు లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీల మూలంగా రోడ్లన్ని జలమయమైపోయాయి. దాదాపు గంటసేపు భారీ వర్షం కురియటంతో ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు.

# బిఆర్‌ఎస్‌లో పలువురి చేరికలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని ముత్యాలమ్మద వాడకు చెందిన పలువురు యువకులు మంగళవారం పట్టణంలోని రాజగృహాలో జడ్పీ చైర్మన్ పుట్ట మదు సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం కెసిఆర్ చేస్తున్న అభివృద్ది పనులను చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మదుకు అండగా నిలిచి బిఆర్‌ఎస్ విజయం కోసం కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కన్నాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని కన్నాల ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర చాలాకీలకమన్నారు. ఉపాధ్యాయుడు లేనిది ఎవరు ఉండరన్నారు. ఎంతపెద్దవ్యక్తి అయిన ఒక గురువు వద్ద విద్యనేర్చుకున్న వ్యక్తేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాల సర్పంచ్ చిదురాల మంగ దామోదర్‌రెడ్డి, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి తోకల మల్లేష్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, జ్యోతి, శారద, స్వరూప, కవిత, లక్ష్మీదేవి, సమ్మయ్య, రేణుక, రాదిక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులు తప్పనిసరి

మంథని - ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే వారికి ఉపాధ్యాయులు గురువులు తప్పనిసరిగా ఉండాలని గురువు లేని విద్య వ్యర్థమన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులను ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవటానికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల సాదనకోసం కృషిచేస్తుందని అ అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా జడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాడు



సంపత్‌రావును, పిఎస్ ప్రధానోపాధ్యాయుడు రవిందర్‌ను ఆమె సన్మానించారు. ఎంపిటిసి పెండ్లి చైతన య్ ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసి డైరక్టర ఉడుత లింగయ్య, బిఆర్ఎస్ నాయకులు మంథని లక్ష్మణ్, రాదండి శంకర్, జంజర్ల రమేష్, బొడ్డు సదానందం తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## ఓటు హక్కు ద్వార నవ సమాజ నిర్మాణం చేయాలి

మంథని - ప్రభాతవార్త

ఓటు హక్కుద్వారనే నవసమాజ నిర్మాణం జరుగుతుందని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని బాలుర ప్రభుత్వ జూనియార్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ద్వార దేశం అబివృద్ది చెందుతతే ఓటు ద్వార సమాజం అభివృద్ది చెందుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు



హక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాజయ్య, ఏవో రవిందర్, డిప్యూటీ తాహసీల్దార్ సంతోష్ ఠాకూర్, కళాశాల ప్రిన్స్‌పాల్ ఉష తో పాటు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంథని మహాలక్ష్మి అమ్మవారికి మంచిర్యాల భక్తులచే గాజుల పూజ

మంథని - ప్రభాతవార్త

ఆద్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మంథని పట్టణంలోని దేవాలయాలను సందర్శించటానికి ప్రతినిత్యం అనేక మంది భక్తులు వస్తుంటారు శ్రావణమాసం సందర్భంగా వివిధ ప్రాంతాలల నుండి వచ్చే భక్తులతో పట్టణంలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం కళకళలాడుతుంది దీనిలో భాగంగా మంగళవారం మంచిర్యాలకు చెందిన లలిత సేవాసమితి నుండి వచ్చిన మహిళా భక్తబృందం ఆధ్వర్యంలో శ్రీ లలిత సహస్రనామ పారాయణతో పాటు మంగళగౌరీ వ్రతం నిర్వహించారు. అనంతరం అమ్మవారినిదర్శించుకున్నారు. అమ్మవారికి



నూతన వస్త్రాలతో పాలు పూలు గాజులతో అలంకరించి పసుపు కుంకుమలను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా వారివెంట వచ్చిన పూజారి కొమ్మె విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ మంథని మహాలక్ష్మి అమ్మవారు శక్తి స్వరూపిణి అని జగజ్జననీ అని కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమని అన్నారు. మంగళవారం రోజున అమ్మవారిని పూజిస్తే ఆమె దీవెనలు ఉంటాయన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధక్రిషజన్మదిన సందర్బంగా ఆయన చిత్ర పటనికి పూల మాల వేసారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు లింగంపెల్లి లచ్చయ్య, ఉపాధ్యాయులను పూల మాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు లింగంపెల్లి లచ్చయ్య, ఉపాధ్యాయులు కిషన్ రెడ్డి. తిరుపతి, సత్యనారయణ రెడ్డి, జ్యోతి, అఫ్రోజ్, జహాన్, మంజు భార్గవి, శ్రీలత, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

చాలీచాలనీ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఉపాధ్యాయులు మంగళవారం వినతి పత్రం అందించారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో అంగన్‌శాడీ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారన్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగితే పది లక్షల ప్రమాద బీమా వర్తింప చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనిచో ఆందోళనలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి వేములవాడ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చొప్పరి అంజలి, ప్రధాన కార్యదర్శి తుంగతుర్తి పద్మ, ఉపాధ్యాయులు విజయ, జ్యోతి, అనిత, అనసూర్య, రేణుక, పద్మ, సంధ్య, జ్యోతి, మంజూల తదితరులున్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ చెన్నమనేని రాజేశ్వర రావు, ఉపాధ్యాయులు మమత, తిరుపతి, శోభారాణి, నిత్య, సోనీ, మానస, శిరీష, విద్యార్థులున్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాక్రిష్ణ 135వ జయంతి వేడుకలను మంఘవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్న వారైనా చిన్నప్పుడు చదువు చెప్పిన గురువును తాము గొప్ప స్థాయిలో ఉండటానికి కారణమైన ఉపాధ్యాయులను తప్పకుండా గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కదారి నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, భూజ్యోతి, విద్యా కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించి పాలకుర్తి సర్పంచ్

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యా బుద్ధులను నేర్పి, సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థులకు పునర్జన్మ నిస్తున్నారని దుర్గం జగన్ ఈ సందర్భంగా అన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పాలకుర్తి పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

చందుర్తి, ప్రభాతవార్త.

సంక్షేమ వసతి గృహంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశం మేరకు సంక్షేమ వసతి గృహంలో పరిసరాలను శుభ్రం చేశారు. అంటు వ్యాధులు ప్రబలకుండా, విష జ్వరాలు రాకుండా హాస్టల్‌లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వార్డెన్ రవీంద్ర స్వామి తెలిపారు.

## మల్యాలలో మేరా దేశ్... మేరా మట్టి కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.

భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని మట్టిని సేకరించి, స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఇట్టి మట్టికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ మట్టిని జిల్లా శాఖకు అందజేశారు. దేశం కోసం అసువులు బాసిన వీరులను తలుచుకొని వారి స్మారకార్థం ఇలా దేశంలోని నలుమూలల నుంచి



7,500 కలశాలలో మట్టిని అమృత కలాశాల యాత్ర పేరుతో ఢిల్లీకి తీసుకు రానున్నారు. ఈ యాత్రలో భాగంగానే వివిధ ప్రాంతాల నుంచి రక రకాల మొక్కలు కూడా తీసుకెళ్తారని మొత్తం 78,500 కలశాల మట్టితో మొక్కలతో జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమృత వాటిక నిర్మిస్తారని, అమృత వాటిక ఉద్యానవనం ఎక్స్ శ్రేష్ట్ భారత్ చిహ్నంగా నిలుస్తుందని ప్రధాని మోడీ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక శ్రీనివాస్, లోకోజీ సతీష్, దుర్శెట్టి రాజు, చందనపు శ్రీనివాస్, సాన జలేందర్, బొడ్డు కృష్ణ, పాటి సుధాకర్, పంచెరువుల దివ్య సాగర్, కోన రమేష్, ముడపెల్లి ముకేష్, ఐరెని హరీష్, నగురం తిరుపతి, గొల్లపల్లి సాయిక్రిష్ణ, బత్తిని వెంకటేశం, గగన్ తదితరులున్నారు.

# గురువులది పవిత్ర వృత్తిగా భావించాలి

**- మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల స్వరూపాన్ని, స్వభావాలను మార్చుకోవడం జరిగింది**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** గురువు ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి, విజ్ఞానమనే వెలుగులు నింపి, మంచి విద్యాతోపాటు క్రమశిక్షణను నుర్పి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సమాజంలో సరైన మార్గాన్ని చూపించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దుతాడని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ఉత్సవంలో మంత్రి చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి జ్ఞాన సృజన చేసే రెండో బ్రహ్మ గురువని, సమాజంలో ఉన్నత శిఖరాగ్రాలను చేరుకున్న వారెందరినో తీర్చిదిద్దిన ఉపాధ్యాయుని చరిత్ర ఎప్పటికి మరిచిపోదని, వారందరికీ శిరస్సు వంచి నమస్కారిస్తున్నమన్నారు. ప్రపంచం మొత్తం టీచర్స్ డేను నిర్వహించుకుంటే, ఒక్క భారతదేశం మాత్రమే విద్యాబుద్ధులను నేర్పడంతో పాటు రాష్ట్రాన్ని పాలించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోంటున్నామన్నారు. అమెరికా, చైన వంటి దేశాలలో రైతులను ఉపాధ్యాయులకే మొదటి గౌరవం లభిస్తుందని, ఆ తరువాతే మిగిలిన వారిని గౌరవిస్తారని, అటువంటి సాంప్రదాయం అంతట కొనసాగాలని ఆకాక్షించారు. కుటుంబం పిల్లలు ఉన్న వారికన్న ఎక్కువగా బడిలో పిల్లలకే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తు వారినే తమ పిల్లలుగా భావించి వారి బంగారు భవిష్యత్తు కొరకు క్రమశిక్షణను, విద్యాబుద్ధులను నేర్పుతూ వారికి సమాజంలో గౌరవం లభించేలా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం ప్రభుత్వ పాఠశాలలంటే చిన్న చూపు ఉండేదని, ప్రభుత్వ పాఠశాలల్లో సరైన ఉపాధ్యాయులు, తరగతి గదులు, కనీస మౌళిక వసతులేవి సరిగా లేకపోవడంతో ప్రైవేటు బడిలో చదివించే స్థోమత లేకున్న అప్పుచేసైన సరే వారి పిల్లలను ప్రైవేటు పఠశాలలకు పంపే స్థితి ఉండేదన్నారు. ఒకప్పుడు విద్యా అంటే కేరళ అని చూపిస్తుండే అని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు దానిని తిరగరాసేలా మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని, స్వభావాలను మార్చి పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవడం మాత్రమే కాకుండా డిజిటల్ విద్యను కూడా ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో చివరగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు 2023-24 సాధించిన 33 మంది ఉపాధ్యాయులను, 16 మంది జిల్లాస్థాయిలోని ప్రైవేటు టీచర్లను పూలమాల, శాలువ, మెమోంటోలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణ, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు, నంది శ్రీనివాస్, అనంతచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల బిల్డింగ్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి





**- జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాల కళాశాల బిల్డింగ్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. మంగళవారం రెండవ బైపాస్‌లో నిర్మిస్తున్న మెడికల్ కాలేజి పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల బిల్డింగ్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య కళాశాల బిల్డింగ్ పనులను 9 రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. త్వరలోనే తరగతులు ప్రారంభం కానున్న దృష్ట్యా అదనపు మ్యాన్ పవర్ పెంచుకుని 3 షిఫ్టలలో పనులు మిషన్ మోడ్‌లో చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు సత్యప్రసాద్, అర్డీవో అనంద్ కూమార్, జిల్లా వైదికారి సుమాన్ మోహన్‌రావు, పంచాయితీరాజ్ అధికారి రవీందర్, జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే బెస్ట్ పోలీసింగ్

**- టాప్ 30లో రెండు స్థానాలు - 6వ స్థానంలో బసంతనగర్ పిఎస్**

**- 23వ స్థానంలో పెద్దపల్లి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లలో పోలీసుల పని తీరును పరిగణలోకి తీసుకొని ఇచ్చిన ర్యాంకింగ్స్‌లో టాప్ 30లో రామగుండం కమీషనరేట్‌లోని పెద్దపల్లి సర్కిల్ పరిధిలో రెండు పోలీస్ స్టేషన్లు బెస్ట్‌గా నిలిచాయి. రాష్ట్రంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లలో పోలీసుల పని తీరును పరిగణలోకి తీసుకొని టాప్ 30 పోలీస్ స్టేషన్‌లను ఎంపిక చేశారు. అందులో పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని బసంతనగర్ పోలీస్ స్టేషన్‌కు 6వ స్థానం, పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు 23వ స్థానం దక్కింది. ప్రజలకు సత్వర న్యాయం అందించడంతోపాటు, స్పీడీ డిస్పోజల్‌ను పరిగణలోకి తీసుకొని ర్యాంకింగ్ ఇచ్చారు. కేసుల నమోదు, ప్రాపర్టీ కేసుల్లో సత్వర పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో సత్వర పరిష్కారం, ఫోక్సో కేసుల్లో సత్వర పరిష్కారంతోపాటు రాష్ట్ర స్థాయిలో అమలు చేస్తున్న 24 వర్టికల్స్‌లో అసమాన ప్రతిభ, ఇతర అంశాలన్నింటిని పరిగణలోకి తీసుకొని బెస్ట్ పోలీస్ స్టేషన్‌లను ఎంపిక చేశారు. ఒకే సర్కిల్‌లోని రెండు పోలీస్ స్టేషన్లు బెస్ట్‌గా ఎంపిక కావడం పట్ల రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ అనిల్ కుమార్, బసంతనగర్ ఎస్ఐ వెంకటేష్, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్‌లను అభినందించారు. రాష్ట్రంలోని టాప్ 30 పోలీస్ స్టేషన్లో రెండు బెస్ట్ పోలీస్ స్టేషన్‌లు పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలోనివే కావడం విశేషం. రెండు బెస్ట్ పోలీస్ స్టేషన్లుగా ఎంపిక కావడంతో పోలీసుల పట్ల అభినందనలు వెల్లివిరుస్తున్నాయి.




## ప్రగతిలో ఉన్న రహదారుల విస్తరణ పనులు

# త్వరిగతిన పూర్తి చేయాలి

**- మెడికల్ కళాశాల సమీపంలో నిర్మించే అతిథి గృహం నిర్మాణ పనులు ప్రారంభించాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** రహదారులు, భవనాల శాఖ ఆద్వర్యంలో ప్రగతిలో ఉన్న రహదారుల నిర్మాణం, విస్తరణ పనులను త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రగతిలో ఉన్న పనుల రహదారుల పురోగతిపై అదనపు కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీటిడిప నిధులు 9 కోట్ల 95 లక్షల రూపాయలతో వేములవాడ - వట్టెంల 4 వరుసల రహదారి 700 మీటర్ల మేర విస్తరణ, వేములవాడ - కోరుట్ల నాలుగు వరుసల రహదారి 600 మేర విస్తరణ, డ్రైనేజీ నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసే విదంగా చూడాలని ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని దాని ప్రకారం ముందుకు సాగాలని అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో 1.6 కిలోమీటర్ మేర నిర్మిస్తున్న 4 వరుసల సిసి రోడ్డు నిర్మాణ పనుల పురోగతి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విస్తరణ పనుల్లో బాగంగా రోడ్డుకు ఆనుకుని ఉన్న ఇండ్లను కూల్చి వేసే ప్రక్రియ ప్రారంభమైందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. రోడ్డు మద్యలో ఉన్న విద్యుత్ స్తంబాలను రోడ్డు చివరికి షిఫ్టింగ్ చేయాలని సెస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్అండ్‌బి ఈఈ క్షేత్ర స్థాయిలో మిషన్ భగీరథ, సెస్ అధికారులతో కలిసి పరిశీలించి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టలన్నారు. జిల్లెల్ల-ముస్తాబాద్ రహదారి పనులను పూర్తి చేయాలన కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 3 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ నుంచి అనుమతి రావాల్సి ఉందని దీని కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రగుడు-వెంకటాపూర్ బైపాస్ రోడ్డు వెంబడి మెడికల్ కళాశాల సమీపంలో 2.2 కోట్ల రూపాయలతో నిర్మించే అతిథి గృహం టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరగా పనులు ప్రారంబించే విదంగా చూడాలని ఆర్అండ్‌బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ ఎన్ ఆనంద్ కుమార్, విటిడిప కార్యదర్శి సమ్మయ్య, ఆర్అండ్‌బి ఈఈ శ్యామ్ సుందర్, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి, సెస్ ఎండి సూర్యచంద్రరావు, వీర్నపల్లి తహసీల్దార్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రాముఖ్యతపై పాఠశాలలో

# అవగాహన కార్యక్రమాల నిర్వహణ

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఓటు ప్రాముఖ్యతపై ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు స్వీప్ ఆక్టివిటీస్ నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే విధంగా ఓటరు జాబితాలో సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ట్రాన్స్ జెండర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు జాబితాలో అక్టోబర్ 01, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతీ ఒక్కరూ తమ పేరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో 55 ట్రాన్స్ జెండర్‌లు ఉండగా, 22 మందికి ట్రాన్స్ జెండర్‌లకు సర్టిఫికేట్లు ఉన్నాయని తెలుపగా, మిగిలిన వారిని సైతం సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు లేని వారు ముందస్తుగా ఆధార్ కార్డు పొందాలని, అనంతరం ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేయాలని, దీని కోసం గోదావరిఖనిలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ కాన్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

